PRGI NO: TGTEL/25/A2356


# మేకార్తి దినపత్రిక

ఆదివారం 06-03-2026 | పేజీలు : 6 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 186 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

## బడుగులకే బీహార్ పీఠం

- బీహార్ లో తొలి బీజేపీ సర్కార్
- సీఎం, డిప్యూటీ సీఎం పదవులు ఎవరిని వరించొచ్చని ఊహాగానాలు ?
- బీహార్ రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ గా నీతీశ్ రాజీనామా



బిహార్లో తొలిసారి బీజేపీ సర్కార్ ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. సుదీర్ఘకాలం సీఎంగా కొనసాగిన నీతీశు క్మార్ రాజ్యసభకు వెళ్లనుండటంతో కమలం పార్టీకి మార్గం సుగమమైంది.

## భారత వ్యవసాయ ఉత్పత్తులు బీహార్ పీఠం ప్రపంచంతో పోటీ పడాలి


- మనఉత్పత్తుల ప్రమాణాలను, నాణ్యతను, బ్రాండింగ్ను ప్రోత్సహించాలి
- భారత వ్యవసాయ ఉత్పత్తులకు ప్రపంచ గుర్తింపు రావాలి
- ఎగుమతులే లక్ష్యంగా సేంద్రీయ, సహజ వ్యవసాయాన్ని బలోపేతం కావాలి
- వాతావరణ పరిస్థితులను రైతులు తమకు అనుకూలంగా మార్చుకోవాలి
- వ్యవసాయ రంగ నిపుణులు, పారిశ్రామికవేత్తలు, రైతులు కలిపి పనిచేయాలని ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు



వ్యవసాయ రంగాన్ని ఎగుమతుల ఆధారితంగా, ప్రపంచదేశాలతో పోటీపడే విధంగా మార్చాలని ప్రధాని నరేంద్ర మోడీ పిలుపునిచ్చారు. ఈ లక్ష్యాన్ని చేరుకునేందుకు వ్యవసాయ రంగం నిపుణులు, పారిశ్రామికవేత్తలు, రైతులు కలిపి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలోని వైవిధ్యంతో కూడిన వాతావరణ పరిస్థితులను రైతులు తమకు అనుకూలంగా మార్చుకోవాలని సూచించారు. బడ్జెట్ తర్వాత నిర్వహించిన మూడో వెబినార్లో 'వ్యవహాయం, గ్రామీణ పరివర్తన' అనే అంశంపై మాట్లాడుతూ ప్రధాని మోడీ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.

## దేశానికి నక్సలిజం నుంచి విముక్తి

- ఈ నెలాఖరుకు అనుకున్న లక్ష్యం చేరుతున్నాం - నక్సలిజం నిర్మూలనలో సీఐఎస్ఎఫ్ కీలకపాత్ర - రెడ్ కారిడార్ ఏర్పాటు చేయాలనుకున్న వారిని తుదముట్టించాం



దేశంలో నక్సలిజాన్ని తుదముట్టించాలని మోడీ సర్కార్ తీసుకున్న సంకల్పాన్ని పూర్తిచేయటంలో సీఐఎస్ఎఫ్ కీలకభూమిక పోషించినట్లు కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షా పేర్కొన్నారు.

## మాదిగల అభివృద్ధి నా బాధ్యత

- వర్గీకరణ అంశంలో మాదిగల వైపు న్యాయం ఉంది
- ఇందులో నాకు ఎటువంటి అనుమానం లేదు
- గత ఎన్నికల్లో మాటలు, మూటలతో గెలవలేదు
- అందుకే విద్యాశాఖ తీసుకున్నాను
- శిల్పకళా వేదికగా మాదిగ ఉద్యోగుల ధన్యవాద సభలో సీఎం రేవంత్ రెడ్డి



చిత్తశుద్ధితో ప్రజాసమస్యలు పరిష్కరిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజాపాలనలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారన్నారు. శుక్రవారం హైదరాబాద్ శిల్పకళా వేదికలో తెలంగాణ మాదిగ ఉద్యోగుల సమన్వయ కమిటీ నిర్వహించిన ధన్యవాద సభ జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా సీఎం రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగజాతి ఎంతో పోరాటం చేసిందని కొనియాడారు. ఈ పోరాటంలో అనేకమంది ప్రాణాలు కూడా కోల్పోయారని గుర్తుచేశారు. స్వయంగా తాను ఎన్నో ఏళ్లుగా వర్గీకరణ సమస్యను ప్రత్యక్ష్యంగా చూస్తూ వచ్చానని తెలిపారు. ఈ న్యాయమైన హక్కుపై మొదటినుంచి కూడా అనుకూలంగా ఉన్నట్లు చెప్పారు.

## నగరాన్ని అభివృద్ధిపథంలో నడిపిస్తాం



- 99 రోజుల కార్యాచరణతో ముందుకెళ్తాం
- 10 అంశాలపై స్థానిక సమస్యల పరిష్కారంపై కార్యాచరణ
- జూన్ 12 వరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

## నష్టాల్లో స్టాక్ మార్కెట్లు




- అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధ ప్రభావంతో స్టాక్ మార్కెట్ల భారీ పతనం
- ఒక్కరోజే *1097* పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్
- బ్రహెయిన్ ఆయిల్ రిఫైనరీపై ఇరాన్ దాడితో పెరిగిన చమురు ధరలు
- భారీగా పడిపోయిన బ్యాంకింగ్, రియల్టీ రంగ షేర్లు

## గళం ఎత్తిన గీతం

- బీసీ హక్కుల కోసం సాంస్కృతిక గర్జన పాటలతో బీసీ ఉద్యమానికి కొత్త ఊపు
- సంస్కృతిక శక్తితో చైతన్యం పెంపు అవసరం : ఎంపీ ఆర్. కృష్ణయ్య



బీసీ వర్గాల హక్కుల సాధనలో సంస్కృతిక శక్తి కీలక పాత్ర పోషిస్తుందని ప్రముఖులు పేర్కొన్నారు. బీసీ కళామండలి జాతీయ అధ్యక్షుడు రామలింగం అధ్యక్షతన శుక్రవారం హైదరాబాద్ లోని బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ ఆడిటోరియంలో తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో నిర్వహించిన "ధూమ్ ధామ్" సంస్కృతిక కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.

## ప్రజాపాలన - ప్రగతికి సరికొత్త బాట



- 99 రోజుల కార్యాచరణతో సత్ఫలితాలు సాధించాలి
- రెవెన్యూ - అటవీ భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం - ఉమ్మడి ఖమ్మం జిల్లా సమీక్షలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

## వంట గ్యాస్ సరఫరాపై ఆంక్షలు



- మిడిల్ ఈస్ట్లో యుద్ధ కారణంగా కేంద్రం కీలక నిర్ణయం
- గృహ వినియోగదారులకే తొలి ప్రాధాన్యత
- వాణిజ్య రంగ సిలెండర్లపై తాత్కాలిక పరిమితులు

## తెలంగాణలో ఉద్యమ కార్యాచరణ చేపడతాం

తెలంగాణ రాష్ట్రంలో రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేయనున్న శివసేన పార్టీ ముంబై నందవనన్ బంగ్లాలో ఉప ముఖ్యమంత్రి ఏక్ నాథ్ షిండేతో రాష్ట్ర అధ్యక్షులు సింగారు శివాజీ భేటీ మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, శివసేన పార్టీ అధినేత ఏక్ నాథ్ షిండేతో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సింకారు శివాజీ భేటీ అయ్యారు.



# సంపాదకీయం

## భారత్ నైతిక ఔన్నత్యం ఏమైనట్టు?

మరో యుద్ధం ప్రారంభమయింది. ప్రచండంగా ఉధృతమవుతోంది. ఈ సమర సంక్షోభ సూత్రకర్త ఇజ్రాయెల్ కాగా యుద్ధ ప్రణాళికను అమలుపరుస్తోన్న దేశం అమెరికా. ఇరాన్ ఇప్పటికే అణ్వాయుధాలను అభివృద్ధిపరచుకున్నదని, అమెరికాపై దాడులకు సైతం సంసిద్ధమవుతోందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఇజ్రాయెల్ నూరిపోసింది. తక్షణమే యుద్ధ చర్య చేపట్టకపోతే ఇరాన్ నుంచి అణ్వాయుధ దాడికి గురికావలసి ఉంటుందని ఇజ్రాయెల్ హెచ్చరించింది. నిజమేమిటి? వర్గీకృత సమాచారం (జాతీయ భద్రతకు సంబంధించిన అత్యంత రహస్య విషయాలు) అందుబాటులో ఉన్న ఉన్నతస్థాయి అధికారులు అమెరికాకు ఇరాన్ నుంచి అణ్వాయుధ దాడుల సంభావ్యతను నిర్ద్వంద్వంగా తోసిపుచ్చారని 'ది వాల్‌స్ట్రీట్ జర్నల్' వెల్లడించింది. అయినప్పటికీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇజ్రాయెల్ తోడ్పాటుతో ఇరాన్‌కు వ్యతిరేకంగా పూర్తిస్థాయి యుద్ధాన్ని ప్రారంభించారు. ఇరాన్ నుంచి అమెరికాకు అణ్వాయుధ దాడి ముప్పు అనేది ఒక పచ్చి అబద్ధం. గతంలో ఇరాక్‌కు వ్యతిరేకంగా ఇటువంటి నిరాధార వదంతుల ప్రచారం జరిగింది. నాటి ఇరాక్ నియంత సద్దాం హుస్సేన్ సామూహిక జనహనన మారణాయుధాలను సమకూర్చుకున్నాడన్న ఆరోపణతో 2003లో అమెరికా అధ్యక్షుడు జార్జి బుష్ ఆ దేశాన్ని ఆక్రమించుకున్నాడు. లిబియా నియంత గడాఫీ పెద్ద ఎత్తున పౌరులను హతమార్చేందుకు పథకాలు సిద్ధం చేసుకున్నాడనే ప్రచారం అమెరికన్ మీడియాలో జరిగింది. లిబియాలో సంక్షోభాన్ని నివారించేందుకు ఆ దేశంలో సైనిక జోక్యానికి 2011లో అధ్యక్షుడు బరాక్ ఒబామా ఆదేశించారు. వెనెజువెలాలో 'పాలన మార్పు'కై మన్రో సిద్ధాంతాన్ని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మళ్లీ తలకెత్తుకున్నాడు. ఇరాన్‌కు వ్యతిరేకంగా యుద్ధాన్ని ప్రారంభించేందుకు ఆ సిద్ధాంతాన్ని పశ్చిమాసియాకు కూడా వర్తింపజేశాడు. గతంలో ఇరాక్, లిబియాలో, ఇప్పుడు ఇరాన్‌లో అమెరికా సైనిక జోక్యాలు ఎంతమాత్రం చట్టబద్ధమైనవి కావు. అమెరికా కాంగ్రెస్ అనుమతి లేకుండా మరో దేశంపై యుద్ధాన్ని ప్రకటించే అధికారం అమెరికా అధ్యక్షుడికి లేదు. ఈ నిబంధన ప్రకారం ఇరాక్, లిబియా, ఇరాన్‌లో సైనిక జోక్యాలు పూర్తిగా అక్రమమైనవి. ఇటువంటి సైనిక జోక్యాలు ఐక్యరాజ్యసమితి అధికార పత్రం (చార్టర్)కు కూడా వ్యతిరేకమైనవి. ఈ సైనిక జోక్యాలు పూర్తిగా న్యాయవిరుద్ధమైనవి. ఒక సార్వభౌమిక దేశంలో పాలన మార్పునకు పూనుకునేందుకు మరే దేశానికీ అధికారం లేదు. మరో దేశంలో పాలన మార్పునకు పూనుకోవడం అంతర్జాతీయ న్యాయసూత్రాలకు విరుద్ధమైనది. ఉక్రెయిన్‌కు వ్యతిరేకంగా రష్యా చేస్తున్న యుద్ధం ఎంతగా న్యాయవిరుద్ధమైనదో, వెనెజువెలా అధ్యక్షుడు మదురోను అమెరికా కిడ్నాప్ చేయడం కూడా అంతే న్యాయ విరుద్ధమైనది. ఇరాన్ అధినేత అయతొల్లా ఖమేనీని, ఆయన సహచర నాయకులను ఇజ్రాయెల్ హతమార్చడం కూడా అంతే న్యాయ విరుద్ధమైనదని మరి చెప్పనవసరం లేదు. ఖమేనీ మరణం పట్ల భారత్ ఆరు రోజుల తరువాత మాత్రమే సంతాపం వ్యక్తం చేసింది! ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇటీవల ఇజ్రాయెల్ పార్లమెంటులో ప్రసంగిస్తూ 'హమాస్ అనాగరిక దాడిలో ఆప్తులను కోల్పోయిన' ఇజ్రాయెలీ కుటుంబాలకు భారతదేశం తరఫున సానుభూతి తెలిపారు. ఈ సంక్షోభ సమయంలోను, ఆ తరువాత కూడా ఇజ్రాయెల్‌కు భారత్ బాసటగా ఉంటుందని' ఆయన ప్రకటించారు. అయితే గాజాలోని పాలస్తీనియన్ల ఆవాసాలను ఇజ్రాయెల్ సైన్యం పూర్తిగా మట్టుబెట్టి వేలాది కుటుంబాలను పూర్తిగా నిరాశ్రయులను చేసిన ఘోర చర్యలను ఆయన మాటమాత్రంగానైనా ఖండించలేదు. ఎటువంటి కవ్వింపు లేకుండానే హమాస్ పాల్పడిన దాడిలో 1219 మంది ఇజ్రాయెలీలు చనిపోయిన మాట వాస్తవమే. అయితే గాజాలో ఇజ్రాయెల్ సైనిక దాడుల్లో 70 వేల మంది పాలస్తీనియన్లు హతమారిపోయిన విషయాన్ని మోదీ ఎలా విస్మరించారు? ప్రధాని మోదీ ఫిబ్రవరి 25న ఇజ్రాయెల్ పార్లమెంటులో ప్రసంగించారు. ఇరాన్‌పై అమెరికా--ఇజ్రాయెల్ యుద్ధం ఫిబ్రవరి 28న ప్రారంభమయింది. పలు అరబ్ దేశాలలోని అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ ప్రతి దాడులు చేసింది. ఇరాన్‌పై తమ సైనిక దాడులు మూడు లేదా నాలుగు వారాలు, ఇంకా అంతకంటే ఎక్కువ కాలం కొనసాగవచ్చని ట్రంప్ ప్రకటించాడు. ఇజ్రాయెల్‌కు ఆయన పూర్తి మద్దతు నిస్తున్నారు. దీంతో ఆ యుద్ధం అరబ్ దేశాలకు వ్యాపించకుండా నిరోధించేందుకు పూనుకునే అవకాశం భారత్‌కు లేకుండా పోయింది. శాంతిసాధనకు అవసరమైన నైతిక అధికారాన్ని భారత్ కోల్పోయింది. ఇరాన్‌లో పాలన మార్పును సాధించడమే అమెరికా, ఇజ్రాయెల్‌ల ప్రధాన లక్ష్యం. ఆ లక్ష్యంతోనే ఆ ఉభయ దేశాలు ఇరాన్‌పై యుద్ధానికి ఉపక్రమించాయి. అయితే ఒక దేశంలో పాలన ఎంత ఘోరంగా ఉన్నప్పటికీ బల ప్రయోగంతో ఆ పాలనను మార్పు చేసేందుకు మరో దేశానికి ఎటువంటి హక్కూ ఉండదు. ఒక దేశంలో పాలన మార్పునకు మరో దేశం పూనుకోవడం అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు పూర్తిగా విరుద్ధం. ఇరాన్‌కు వ్యతిరేకంగా అమెరికా--ఇజ్రాయెల్‌లు చేస్తున్న వాదనల ప్రకారం చూస్తే, ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 50కు పైగా దేశాలలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలను మార్చవలసి ఉంది. ఇదెలా సాధ్యం? అసలు ఆ దేశాలలో అధికారంలో ఉన్న నియంతలు అమెరికాకు విశ్వసనీయ స్నేహితులే. వారిలో ఒక్కరూ అమెరికా ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరించేవారు కానేకాదు.

జూన్ 2025లో ఇజ్రాయెల్ ప్రోద్బలంతో అమెరికా ఇరాన్‌కు వ్యతిరేకంగా 'మిడ్ నైట్ హ్యామర్' పేరిట సైనిక దాడులకు పూనుకున్నది. పన్నెండు రోజుల పాటు ఆ దాడులను కొనసాగించి, విరమించిన అనంతరం 'ఇరాన్‌లో అణ్వాయుధాల అభివృద్ధి సదుపాయాలను పూర్తిగా నిర్మూలించినట్టు' అమెరికా ప్రకటించింది. అది నిజమైతే ఇరాన్ అణ్వాయుధాలను ఎలా సమకూర్చుకున్నది? శుద్ధి చేసిన యురేనియం నిల్వలను ఎలా పెంపొందించుకున్నది? అమెరికాకు ముప్పుగా ఎలా పరిణమించింది? అంతేకాదు, శుద్ధి చేసిన యురేనియం నిల్వ చేసుకోబోమని, ఎట్టి పరిస్థితులలోను అణ్వాయుధాల అభివృద్ధికి పూనుకోబోమని ఇరాన్ విస్పష్టంగా చెప్పిందని ఇరాన్--అమెరికాల మధ్య మధ్యవర్తిత్వం నెరపుతున్న ఒమన్ ప్రకటించింది. రష్యా విదేశాంగమంత్రి సెర్గీ లవ్రోవ్ ఒక ముఖ్యమైన ప్రశ్న అడిగారు: 'ఇరాన్‌లో అణ్వాయుధాలు ఉన్నాయనేందుకు రుజువులు ఏవి, ఎక్కడ ఉన్నాయి?' అమెరికా గతంలో ప్రారంభించిన కొన్ని యుద్ధాల వలే ఇప్పుడు ఇరాన్‌పై యుద్ధం కూడా అబద్ధాల ఆధారంగానే ప్రారంభమయింది, సందేహం లేదు. ఇరాన్, ఇజ్రాయెల్‌లు పరస్పరం బద్ధ శత్రువులు. ఇజ్రాయెల్‌కు ఇరాక్, లిబియాల నుంచి ఎటువంటి ముప్పు వాటిల్లని భద్రమైన పరిస్థితులను అమెరికా కల్పించింది. సౌదీ అరేబియాతో ఇజ్రాయెల్ శాంతి ఒప్పందం కుదుర్చుకున్నది. కనీసం కొంత కాలమైనా సౌదీతో శాంతి సుస్థిరంగా ఉండవచ్చు. ఇప్పుడు ఇరాన్ నుంచి మాత్రమే ఇజ్రాయెల్‌కు ప్రమాదం ఎదురయ్యే అవకాశమున్నది. ఈ కారణంగానే ఇరాన్‌లో పాలన మార్పునకు పూనుకునేలా అమెరికాను ఇజ్రాయెల్ ప్రోత్సహించింది. అయతొల్లా ఖమేనీ నేతృత్వంలోని ప్రభుత్వాన్ని కూల్చివేసి కొత్త పాలకులను తీసుకురావడం ద్వారా ఇరాన్‌ను పూర్తిగా దాసోహం చేసుకోవాలని అమెరికాను ఇజ్రాయెల్ ఒత్తిడి చేసింది. ఇదొక అసంగత సిద్ధాంతం, ఒక ప్రభుత్వ పాలన ఎంత నరకప్రాయంగా ఉన్నప్పటికీ, ఆ పాలనను మార్చివేసే హక్కు పూర్తిగా ఆ దేశ ప్రజలదేగానీ మరో దేశానికి ఎంత మాత్రం ఉండదు.

ఇరాన్‌పై తమ దాడులు అసాధారణంగా విజయవంతమవుతున్నాయని అమెరికా, ఇజ్రాయెల్‌లు ప్రకటిస్తున్నాయి. ప్రముఖ ఇజ్రాయెలీ పాత్రికేయుడు అలోన్ మిజ్రాహి ఆ ప్రకటనలతో విభేదించారు.

# గళం ఎత్తిన గీతం

**- బీసీ హక్కుల కోసం సాంస్కృతిక గర్జన**
**- సంస్కృతిక శక్తితో చైతన్యం పెంపు**
**-పాటలతో బీసీ ఉద్యమానికి కొత్త ఊపు అవసరం : ఎంపీ ఆర్. కృష్ణయ్య**

బీసీ వర్గాల హక్కుల సాధనలో సంస్కృతిక శక్తి కీలక పాత్ర పోషిస్తుందని ప్రముఖులు పేర్కొన్నారు. బీసీ కళామండలి జాతీయ అధ్యక్షుడు రామలింగం అధ్యక్షతన శుక్రవారం హైదరాబాద్ లోని బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ ఆడిటోరియంలో తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో నిర్వహించిన "ధూమ్ ధామ్" సంస్కృతిక కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ అరుణ్ కుమార్ తదితరులు పాల్గొని ఉద్యమానికి సంస్కృతిక దిశ ఎంత అవసరమో వివరించారు. ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య ప్రసంగించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ బీసీ వర్గాల హక్కుల సాధనలో చైతన్యోద్యమం అత్యంత కీలకమని అన్నారు. సమాజంలో మార్పు రావాలంటే కేవలం రాజకీయ చర్చలు, తీర్మానాలు సరిపోవని, ప్రజల్లో అవగాహన పెరగాలని పేర్కొన్నారు. ఆ అవగాహనను వేగంగా వ్యాప్తి చేయగల శక్తి సంస్కృతిక రంగానికి ఉందన్నారు. గతంలో జరిగిన అనేక సామాజిక ఉద్యమాల్లో పాటలు, జానపద కళారూపాలు ప్రజలను సంఘటితం చేశాయని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కూడా ఉద్యమ గీతాలు ప్రజల్లో విశేష ఉత్సాహాన్ని నింపాయని అన్నారు. అదే విధంగా బీసీ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలు, వారి హక్కుల కోసం జరుగుతున్న పోరాటాన్ని ప్రజలకు చేరవేయడంలో కళాకారులు ముందుండాలని పిలుపునిచ్చారు. బీసీ వర్గాలు దేశంలో అతిపెద్ద సామాజిక వర్గం అయినప్పటికీ వారికి తగిన రాజకీయ, ఆర్థిక, విద్యా అవకాశాలు పూర్తిగా అందడం లేదని ఆర్. కృష్ణయ్య పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో బీసీ సమాజం మరింత సంఘటితంగా ముందుకు రావాలని, యువత ఉద్యమంలో చురుకుగా పాల్గొనాలని సూచించారు.

పాటలు, నాటికలు, జానపద కళారూపాల ద్వారా బీసీ వర్గాల చరిత్రను, కష్టాలను, విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన సూచించారు. ప్రతి జిల్లాలో సంస్కృతిక బృందాలను ఏర్పాటు చేసి గ్రామాల వరకు చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తే ఉద్యమం మరింత బలపడుతుందని కృష్ణయ్య అన్నారు.

గుజ్జ సత్యం ప్రసంగం జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం మాట్లాడుతూ బీసీ ఉద్యమం కేవలం రాజకీయ హక్కుల సాధనకే పరిమితం కాకుండా సామాజిక చైతన్యానికి దారి తీసే ఉద్యమమని పేర్కొన్నారు. సమాజంలో అవగాహన పెరగకుండా హక్కుల సాధన సాధ్యం కాదని, అందుకే ఉద్యమానికి సంస్కృతిక విభాగం అవసరం ఉందన్నారు. మాటలతో చెప్పే సందేశం కొందరికే చేరవచ్చు. కానీ పాటల ద్వారా చెప్పే సందేశం ప్రతి మనసులోకి చేరుతుంది" అని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో జానపద గీతాలు ప్రజల జీవితాల్లో ఒక భాగమని, వాటి ద్వారా ఉద్యమ భావజాలాన్ని సులభంగా వ్యాప్తి చేయవచ్చని చెప్పారు. బీసీ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజలకు తెలియజేయడంలో కళాకారులు, గాయకులు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. బీసీ చరిత్ర, వారి పోరాట గాథలు, సామాజిక న్యాయం కోసం సాగుతున్న ఉద్యమాన్ని ప్రతిబింబించే గీతాలను రూపొందించాలని సూచించారు. ప్రతి జిల్లాలో సంస్కృతిక బృందాలు ఏర్పడి గ్రామ గ్రామానికి వెళ్లి చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తే ఉద్యమం మరింత విస్తృతంగా ప్రజల్లోకి చేరుతుందని గుజ్జ సత్యం అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా యువతను ఉద్యమంలో భాగస్వామ్యం చేయడంలో సంగీతం మరియు కళారూపాలు ప్రభావవంతమైన సాధనాలుగా మారతాయని తెలిపారు. అరుణ్ కుమార్ ప్రసంగం జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో చైతన్యం పెంచడంలో కళాకారుల పాత్ర అత్యంత గొప్పదని అన్నారు. ఉద్యమాలు విజయవంతం కావాలంటే ప్రజల్లో భావోద్వేగ అనుసంధానం అవసరమని, ఆ అనుసంధానాన్ని కలిగించే శక్తి కళలకు ఉందన్నారు. సామాజిక ఉద్యమాలు ప్రజల్లోకి వెళ్లాలంటే సంస్కృతిక కార్యక్రమాలు కీలకమని పేర్కొన్నారు. ముఖ్యంగా పాటలు ప్రజల హృదయాలను కదిలించే శక్తి కలిగి ఉంటాయని తెలిపారు. కళాకారులు తమ ప్రతిభను సమాజ అభ్యున్నతికి వినియోగించుకోవాలని సూచించారు. బీసీ వర్గాల సమస్యలను సమాజానికి తెలియజేయడంలో సంస్కృతిక వేదికలు ప్రభావవంతమైన సాధనాలుగా మారాలని ఆయన అభిప్రాయపడ్డారు. యువ కళాకారులను ప్రోత్సహించి ఉద్యమ గీతాలు, నాటికలు, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహిస్తే ఉద్యమం మరింత బలపడుతుందని అన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన బీసీ కళామండలి జాతీయ అధ్యక్షుడు రామలింగం మాట్లాడుతూ బీసీ కళాకారులు సమాజంలో చైతన్యం పెంచడంలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. సంస్కృతిక కార్యక్రమాలు ఉద్యమానికి కొత్త ఉత్సాహాన్ని అందిస్తాయని అన్నారు. బీసీ కళామండలి ద్వారా దేశవ్యాప్తంగా కళాకారులను ఒక వేదికపైకి తీసుకురావాలని ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. కళాకారులు తమ ప్రతిభను సమాజ అభ్యున్నతికి వినియోగించుకోవాలని, బీసీ సమాజంలో ఐక్యత పెంపుకు పాటలు మరియు కళారూపాలు వేదిక కావాలని పేర్కొన్నారు.

ఆకట్టుకున్నసంస్కృతిక ప్రదర్శనలు ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు, కళాకారులు కలిసి నిర్వహించిన సంస్కృతిక ప్రదర్శనలు సభను ఆకట్టుకున్నాయి. ఉద్యమ గీతాలు, జానపద నృత్యాలు, నాటికల ద్వారా బీసీ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రతిబింబించారు. ఈ ప్రదర్శనలు సభలో పాల్గొన్నవారిలో ఉత్సాహాన్ని నింపాయి. ఈ కార్యక్రమంలో బీసీ ఉద్యమ నాయకులు, కళాకారులు, సామాజిక కార్యకర్తలు, తెలంగాణ ఉద్యమకారులు, పెద్ద సంఖ్యలో యువత పాల్గొన్నారు. సంస్కృతిక శక్తిని ఉద్యమంతో అనుసంధానం చేస్తూ బీసీ సమాజంలో చైతన్యం పెంపు దిశగా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగించాలని పలువురు అభిప్రాయపడ్డారు.

# గిరిజన మహిళను రాష్ట్రపతి చేసిన ఘనత ప్రధాని మోడీదే

**- మహిళలకు రాజకీయ అవకాశాలు కల్పించేందుకు 33% రిజర్వేషన్**
**- తెలంగాణలో మహిళలపై అఘాయిత్యాలు కొనసాగుతున్నాయి**
**- రాష్ట్ర ప్రభుత్వానికి కౌంట్ డౌన్ ప్రారంభమైంది**
**- బీజేపీ తెలంగాణ రాష్ట్ర మహిళా మోర్చా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు - బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు**

నారీ శక్తి అనేది కేవలం నినాదమే కాదు జాతీయ భావానికి నిదర్శనం అనే బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు అన్నారు. శుక్రవారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మహిళా మోర్చా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో విశిష్ట అతిధిగా బిసి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు పాల్గొన్నారు. హైదరాబాద్లోని కత్రియా హోటల్ లో జరుగుతున్న ఈ కార్యక్రమంలో ఢిల్లీ ఎంపీ బన్సూరీ స్వరాజ్ గారు ముఖ్య అతిథిగా హాజరుకాగా, మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్.రాంచందర్ రావు మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలోని మహిళలకు అపార గౌరవం, అవకాశాలు లభిస్తున్నాయి. "నారీ శక్తి" అనే భావన కేవలం బిజెపి నినాదమే కాదు. దేశ నిర్మాణానికి సంబంధించిన ఒక జాతీయ మిషన్ అని అన్నారు. ఒకప్పుడు దేశంలో ఆడబిడ్డ పుట్టడాన్ని నిర్లక్ష్యంగా చూసే పరిస్థితులు ఉండేవి. ఆడ శిశు వులను గర్భంలోనే హతమార్చే దారుణ పరిస్థితులు కూడా చోటుచేసుకున్నాయి. కానీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారు ఉద్యమరీతిలో ప్రారంభించిన బేటీ బచావో, బేటీ పఢావో పథకం సమాజంలో పెద్ద మార్పు వచ్చిందన్నారు. ప్రస్తుతం ఆడబిడ్డలను కాపాడడమే కాకుండా వారికి విద్య, సాధికారత కల్పించే దిశగా దేశం ముందుకు సాగుతోందన్నారు. మోదీ ప్రభుత్వం మహిళల జీవితాల్లో ప్రత్యక్ష మార్పు తీసుకువచ్చే

తొలి రక్షణ మంత్రిగా మహిళను చేసింది ఎన్డీఏనే ఎన్డీఏ హయాంలో మహిళలకు ప్రాధాన్యం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. దేశంలోని పేద మహిళల వంటగదుల్లో పొగల బదులు ఇప్పుడు వెలుగులు మెరిసిపోతున్నాయి. ప్రధాన మంత్రి ఉజ్వల యోజనతో కోట్లాది కుటుంబాలు ఎల్పీజీ సౌకర్యం పొందాయి. గ్యాస్ వాడకంతో గృహ వాయు కాలుష్యం తగ్గి, మహిళల ఆరోగ్యం మెరుగుపడింది. వంటగదిలోనే కాదు, జీవనశైలిలోనూ 'ఉజ్వల' మార్పు కనిపిస్తోందన్నారు. పేదల సొంతింటి కలను సాకారం చేసిన ఘనత 'ప్రధాన మంత్రి ఆవాస్ యోజన 'దే. కోట్లాది మంది పేద కుటుంబాలకు పక్కా ఇల్లు కల్పిస్తూ, మహిళల పేరుతో ఇంటి హక్కు, తక్కువ వడ్డీతో రుణాలు, అధిక సబ్సిడీ కల్పిస్తూ సొంతింట కలను సాకారం చేశారన్నారు. మోదీ ప్రభుత్వంలో మహిళలకు వివిధ రంగాల్లో అనేక అవకాశాలు లభిస్తున్నాయి. నేడు మహిళలు బస్సులు నడుపుతున్నారు, వ్యాపారాలు మహిళలు బస్సులు నడుపుతున్నారు. వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. సంస్థలకు నాయకత్వం వహిస్తున్నారు. ప్రతి రంగంలో వారు ముందుండి దేశ అభివృద్ధికి తోడ్పడుతున్నారన్నారు. దేశ చరిత్రలో తొలిసారిగా గిరిజన మహిళ ద్రౌపది ముర్మును భారత రాష్ట్రపతిగా బీజేపీ మద్దతుతో ఎన్నుకోవడం జరిగింది. కాంగ్రెస్ సహా కొన్ని ప్రతిపక్ష పార్టీలు వ్యతిరేకించినప్పటికీ, నేడు ఆమె దేశపు తొలి గిరిజన మహిళా రాష్ట్రపతిగా గౌరవంగా సేవలందిస్తున్నారు. ఇది



సమాజంలోని ప్రతి వర్గానికి చెందిన మహిళలను సాధికారత కల్పించాలనే బీజేపీ సంకల్పానికి నిదర్శనం. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో నిర్మలా సంకల్పానికి నిదర్శనం. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో నిర్మలా సీతారామన్ భారతదేశపు తొలి మహిళా రక్షణ మంత్రిగా పనిచేసి, ప్రస్తుతం కేంద్ర ఆర్థిక మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. మహిళా నాయకత్వానికి చారిత్రక మైలురాయి అని అన్నారు. మహిళల రాజకీయ సాధికారతకు బాటలు వేస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకున్న మరో చారిత్రక నిర్ణయం "నారీ శక్తి వందన్ అధినియమ్" (మహిళా రిజర్వేషన్ బిల్లు 2023) పార్లమెంట్ మరియు రాష్ట్ర అసెంబ్లీలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించే ఈ చట్టం దశాబ్దాలుగా పెండింగ్లో ఉండగా, కొత్త పార్లమెంట్ భవనంలో తొలి రోజే దీనిని ఆమోదింపజేసి మోదీ ప్రభుత్వం మహిళా సాధికారతపై తన నిబద్ధతను చాటిచెప్పిందన్నారు. జాతీయ భద్రతా రంగంలో కూడా మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారు. ఆపరేషన్ సిందూర్ వంటి ఆపరేషన్లలో మహిళా అధికారులు బాధ్యతలు నిర్వర్తించడం ద్వారా భారతదేశ ఆడబిడ్డలు దేశ రక్షణలో కూడా ముందుంటారని స్పష్టమవుతోందన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో లాడ్లీ లక్ష్మీ యోజన వంటి పథకాల ద్వారా ఆడబిడ్డలకు విద్యా, ఆర్థిక సహాయం అందిస్తూ వారిని సాధికారత వైపు నడిపిస్తున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మహిళలపై నేరాలు. పెరుగుతున్నాయి. మహిళలపై హింస, గృహ హింస, ఇతర నేరాల కేసులు నెలల్లో నమోదవుతున్నాయి. కానీ భద్రత కల్పించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం కేవలం ప్రకటనలకే పరిమితమైందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు మహిళలకు ఇచ్చిన హామీలను మర్చిపోయింది. మహిళలకు ఇస్తామన్న రూ. 2500 ఊసేలేదు.. కల్యాణలక్ష్మి పథకం కింద తులం బంగారం ఇస్తామని చెప్పి అసలు దాని గురించే మాట్లాడటం లేదన్నారు. మహిళలు సురక్షితంగా లేని పరిస్థితిలో.. "ప్రజాపాలన అని ఎలా పిలుస్తారు.. తెలంగాణ ప్రజలు అన్ని పరిస్థితులనూ గమనిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి కౌంట్ డౌన్ మొదలయిందన్నారు. దేశ వ్యాప్తంగా బీజేపీ పాలిత రాష్ట్రాలు మహిళలను సాధికారత కల్పించే పథకాలను అమలు చేస్తూ, వారి భద్రతకు ప్రాధాన్యం ఇస్తున్నందునే ప్రజలు బీజేపీ పై నమ్మకాన్ని ఉంచుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మహిళలు మార్పు కోరుకుంటూ సుపరిపాలన కోసం బిజెపిలో చేరాలని విజ్ఞప్తి చేస్తున్నాను. చదువుకున్న మహిళలు, యువ మహిళలు రాజకీయాల్లోకి రావాల్సిన సమయం వచ్చిందన్నారు.

# ఘనంగా సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ బోగ్ బోండాంలో.

మేకార్తి దినపత్రిక మార్చి 7 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



భద్రాచలశీ నియోజకవర్గం స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్,ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి రాహుల్ ఆధ్వర్యంలో సేవాలాల్ మహారాజ్ నిర్వాహణ కమిటీ భూక్యా రంగా అధ్యక్షతన అధికారికంగా జరిగిన సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ భోగ్ భండారో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్,టిజిటిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, జి ఎల్ ఎస్ జేఏసీ చైర్మన్ పాల్గొని మాట్లాడుతూ సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ బాల బ్రహ్మచారి ,శివ అవతారి కలియుగంలో పుట్టిన యుగ పురుషుడని అన్నారు.యావత్ భారత దేశంలో సుమారు 15 కోట్ల బంజారా జాతి బిడ్డలు ఆరాధించే ఆరాధ్య దైవం సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ అని అన్నారు.సేవాలాల్ మహారాజ్ తండలో ఏర్పాటు చేసిన నాయక్,కార్భారీ వ్యవస్థనే ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలమైందని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారే చెప్పుకొచ్చారని,రాజ్యాంగం రాసే సమయంలో తండా నాయక్, కార్భారి వ్యవస్థను పరిశీలించే ప్రజాస్వామ్య వ్యవస్థ తీసుకొచ్చారని చెప్పారు.

మద్దిమడుగుతో పాటు రాజధాని హైదరాబాద్ నడిబొడ్డులో 10 ఎకరాల విస్తీర్ణంలో సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ గుడి నిర్మాణం చేపట్టాలని కోరారు.లంబాడీ జనాబా అత్యధికం ఉన్న జిల్లా కేంద్రాలలో సుమారు 5 ఎకరాలలో గుడి నిర్మాణం చేపట్టాలని కోరారు.రాష్ట్ర సచివాలయం ముందు సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని,కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ ముందు కూడా విగ్రహ ఏర్పాటు చేసేలా పార్లమెంట్ సభ్యులు చొరవ తీసుకోవాలని కోరారు.15 కోట్ల మంది మాట్లాడే గోర్ బోలి భాషను కేంద్ర ప్రభుత్వం 8 వ షెడ్యూల్ లో చేర్చాలని కోరారు.షెడ్యూల్ ఏరియా ప్రాంత గిరిజనుల కోసం జిఓ 3 స్థానంలో ప్రత్యక జిఓ ను తెచ్చేలా అసెంబ్లీ తీర్మానశీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం జడ్జి శివ నాయక్,అడ్మినిస్ట్రేటివ్ అధికారి గన్యా నాయక్, డిడి అశోక్,తహశీల్దార్ వెంకటేశ్వర్లు,ధర్మ గురు పూజారి బానోత్ భోజ్యా నాయక్,తేజావత్ మోహన్ లాల్,బాదావత్ గోవింద్,జి ఎల్ ఎస్ జేఏసీ సెక్రటరీ జనరల్ రమేష్ నాయక్,వైస్ చైర్మన్ లావుడ్య ప్రసాద్,మోహన్,సైదులు,ప్రతాప్సింగ్,రాంచందర్,రామకృష్ణ,కౌశిక్ నాయక్,రంజిత్,బిచ్చ నాయక్,రామదాస్,బన్సీలాల్,సీతారాం, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ గోల్డెన్ టవర్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



మేకార్తి దినపత్రిక కరీంనగర్ టౌన్ రిపోర్టర్, మంద జయ ప్రకాష్ రెడ్డి.మార్చ్ 07.

స్థానిక సాయినగర్ లో గల ప్రెసిడెన్సీ హై స్కూల్ నందు మహిళా దినోత్సవం సందర్భంగా గోల్డెన్ టవర్ అధ్యక్షులు లయన్ రంగు రాజు -దేవిక దంపతులు ప్రెసిడెన్సీ స్కూల్ యాజమాన్యం ను మర్యాదపూర్వకంగా కలసి 10 ప్త్ర విద్యార్థులకు మహిళా దినోత్సవమ్ వ్యాసరచన పోటీ నిర్వహించి అనంతరం వ్యాసరచన పోటీలో ప్రతిభ ను కనబరచిన విద్యార్థినులను ప్రశంశిస్తూ పాఠశాల కరెస్పాండంట్ జయశ్రీ మేడం ని శాలువాతో సన్మానించడం జరిగినది తరువాత జయశ్రీ మేడం గారు మాట్లాడుచు లయన్స్ క్లబ్ వారు సమాజంలో చేస్తున్నటువంటి సేవలను కొనియాడారు.

# మహిళామణులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

- మహదేవుని శ్రీనివాస్

మేకార్తి దినపత్రిక మార్చి 7సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళామణులందరికీ కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. సమాజ నిర్మాణంలో మహిళలు పోషిస్తున్న పాత్ర అపూర్వమని, కుటుంబం నుంచి దేశాభివృద్ధి వరకు ప్రతి రంగంలో మహిళల సేవలు అమూల్యమని ఆయన పేర్కొన్నారు.మహిళల సాధికారత లేకుండా సమాజ అభివృద్ధి సాధ్యం కాదని మహదేవుని శ్రీనివాస్ అన్నారు. విద్య, ఉపాధి, రాజకీయాలు, శాస్త్రసాంకేతిక రంగాలు, క్రీడలు వంటి ప్రతి విభాగంలో మహిళలు ప్రతిభ చాటుతూ దేశ ప్రగతిలో కీలక భాగస్వాములవుతున్నారని తెలిపారు. మహిళల ఆత్మవిశ్వాసం, పట్టుదల, కష్టపడి పనిచేసే తత్వం సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని మహదేవుని శ్రీనివాస్ పేర్కొన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయడం, మహిళల సంక్షేమం కోసం వివిధ పథకాలు అమలు చేయడం జరుగుతోందన్నారు. ముఖ్యంగా మహాలక్ష్మి వంటి కార్యక్రమాల ద్వారా మహిళలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. మహిళల భద్రత, గౌరవం, సమాన అవకాశాలు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన చెప్పారు. విద్యావంతమైన మహిళ సమాజానికి మార్గదర్శకురాలిగా నిలుస్తుందని, అందుకే బాలికల విద్యకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం మహిళల సాధికారతకు మాత్రమే కాకుండా వారి హక్కులు, అవకాశాలపై సమాజంలో అవగాహన పెంచే సందర్భంగా నిలుస్తుందని మహదేవుని శ్రీనివాస్ పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో



మరింత ముందుకు సాగి విజయ శిఖరాలను అధిరోహించాలని, రాష్ట్రంలోని ప్రతి మహిళ ఆరోగ్యంగా, సంతోషంగా, గౌరవంతో జీవించాలని అన్నారు.

# పెద్దపల్లి నియోజకవర్గంలో ముస్తాబు అయినా ఇందిరమ్మ ఇండ్లు.



మేకార్తీ దినపత్రిక మార్చ్ 7 కరీంనగర్ రూరల్ రిపోర్టర్ విజయ్ మోహన్ రెడ్డి



సుల్తానాబాద్ మండలం నారాయణరావుపల్లి గ్రామానికి చెందిన పొన్నం స్వప్న అంజయ్య గార్లు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో ముఖ్యతిధిగా పాల్గొని ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపిన గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణా రావు గారు...ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ మరియు గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు మరియు పలు గ్రామాల సర్పంచ్ లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ బోగ్ బోండారో.

మేకార్తి దినపత్రిక మార్చి 7 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

భద్రాచలశీ నియోజకవర్గం స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్,ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి రాహుల్ ఆధ్వర్యంలో సేవాలాల్ మహారాజ్ నిర్వాహణ కమిటీ భూక్యా రంగా అధ్యక్షతన అధికారికంగా జరిగిన సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ భోగ్ భండారో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్,టిజిటిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, జి ఎల్ ఎస్ జేఏసీ చైర్మన్ పాల్గొని మాట్లాడుతూ సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ బాల బ్రహ్మచారి ,శివ అవతారి కలియుగంలో పుట్టిన యుగ పురుషుడని అన్నారు.యావత్ భారత దేశంలో సుమారు 15 కోట్ల బంజారా జాతి బిడ్డలు ఆరాధించే ఆరాధ్య దైవం సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ అని అన్నారు.సేవాలాల్ మహారాజ్ తండలో ఏర్పాటు చేసిన నాయక్,కార్భారీ వ్యవస్థనే ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలమైందని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారే చెప్పుకొచ్చారని,రాజ్యాంగం రాసే సమయంలో తండా నాయక్, కార్భారి వ్యవస్థను పరిశీలించే ప్రజాస్వామ్య వ్యవస్థ తీసుకొచ్చారని చెప్పారు.

మద్దిమడుగుతో పాటు రాజధాని హైదరాబాద్ నడిబొడ్డులో 10 ఎకరాల విస్తీర్ణంలో సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ గుడి నిర్మాణం చేపట్టాలని కోరారు. లంబాడీ జనాబా అత్యధికం ఉన్న జిల్లా కేంద్రాలలో సుమారు 5 ఎకరాలలో గుడి నిర్మాణం చేపట్టాలని కోరారు.రాష్ట్ర సచివాలయం ముందు సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని,కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ ముందు కూడా విగ్రహ ఏర్పాటు చేసేలా పార్లమెంట్ సభ్యులు చొరవ తీసుకోవాలని కోరారు.15 కోట్ల మంది మాట్లాడే గోర్ బోలి భాషను కేంద్ర ప్రభుత్వం 8 వ షెడ్యూల్ లో చేర్చాలని కోరారు.షెడ్యూల్ ఏరియా ప్రాంత గిరిజనుల కోసం జిఓ 3 స్థానంలో ప్రత్యక జిఓ ను తెచ్చేలా అసెంబ్లీ తీర్మానశీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం జడ్జి శివ నాయక్,అడ్మినిస్ట్రేటివ్ అధికారి గన్యా నాయక్, డిడి అశోక్,తహశీల్దార్ వెంకటేశ్వర్లు,ధర్మ గురు పూజారి బానోత్ భోజ్యా నాయక్,తేజావత్ మోహన్ లాల్,బాదావత్ గోవింద్,జి ఎల్ ఎస్ జేఏసీ సెక్రటరీ జనరల్ రమేష్ నాయక్,వైస్ చైర్మన్ లావుడ్య ప్రసాద్,మోహన్,సైదులు,ప్రతాప్సింగ్,రాంచందర్,రామకృష్ణ,కౌశిక్ నాయక్,రంజిత్,బిచ్చ నాయక్,రామదాస్,బన్సీలాల్,సీతారాం, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవాణి స్కూల్ ముస్తాబాద్ లో అంగరంగ వైభవంగా మహిళా దినోత్సవ వేడుకలు



మే కార్తి దినపత్రిక ముస్తాబాద్ మర్చి 7శనివారం






ఈరోజు శ్రీవాణి స్కూల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థుల యొక్క తల్లిదండ్రులకు వేడుకలు నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముస్తాబాద్ సర్పంచ్ మట్టా వెంకటేశ్వర్ రెడ్డి గారు విచ్చేసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు చిన్ననాటి నుండి మంచి చదువుతోపాటు క్రమశిక్షణ సంస్కృతి సాంప్రదాయాలు అలవాటు చేయాలన్నారు తల్లిదండ్రులకు పాఠశాలలో కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు ఈ కార్యక్రమంలో యాజమాన్యం మాట్లాడుతూ మా పాఠశాలలో ప్రతి పండుగను కూడా విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు తెలియజేసే విధంగా నిర్వహిస్తామన్నారు విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యక్ష పద్ధతిలో విద్యాబోధన జరుగుతుందన్నారు తల్లిదండ్రులకు మ్యూజికల్ చైర్ క్యాట్ వాక్ డ్యాన్సులు ఆటపాటలలో పాల్గొన్నారు అందరికీ కూడా ప్రైజ్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జి శ్రీకాంత్ మరియు ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు పాల్గొన్నారు

# శ్రీ శైవక్షేత్ర ఈశ్వరఆలయ సంపూర్ణ చరిత్ర

- (గూడెం - ముస్తాబాద్ - రాజన్న సిరిసిల్ల జిల్లా, తెలంగాణ)
- ప్రాచీన వైభవం



మేకార్తి దినపత్రిక

తెలంగాణ భూమి ప్రాచీన కాలం నుంచే శైవ సంప్రదాయానికి నిలయంగా వెలిగింది. ముఖ్యంగా ఈ ప్రాంతం క్రీ.శ. 750 ప్రాంతం నుంచే శైవ ఆరాధనకు ప్రసిద్ధి చెందింది.రాష్ట్రకూటుల కాలంలో శైవమతం విస్తరించి, అనేక శివాలయాలు నిర్మించబడ్డాయి. అనంతరం క్రీ.శ. 800-900 మధ్య వేములవాడ చాళుక్యుల కాలంలో ఆలయ నిర్మాణ శైలి మరింత అభివృద్ధి చెందింది. శిల్పకళ, గర్భగుడి నిర్మాణం, మండప వ్యవస్థ ఆ కాలపు వైభవాన్ని తెలియజేస్తాయి.కాకతీయుల కాలంలో కూడా ఈ క్షేత్రానికి ప్రాధాన్యం లభించింది. శైవ భక్తి గ్రామ జీవితంలో అంతర్భాగమైంది. ఆలయ నిర్మాణ వైశిష్ట్యం ఈ ఆలయం ఆగమ శాస్త్ర, వాస్తు శాస్త్ర నియమాలకు అనుగుణంగా నిర్మించబడింది.గర్భగుడి ముఖ మండపం ప్రదక్షిణ మార్గం ధ్వజస్తంభం నిర్మాణ శైలి ప్రాచీన శిల్ప సంప్రదాయాన్ని ప్రతిబింబిస్తుంది. బ్రహ్మసూత్ర శివలింగ మహిమ ఈ ఆలయంలో ప్రతిష్ఠించబడిన శివలింగం బ్రహ్మసూత్ర శివలింగం.లింగంపై సహజంగా కనిపించే సూత్రరేఖను బ్రహ్మసూత్రం అంటారు. ఇది:సృష్టి తత్వానికి సంకేతం బ్రహ్మ-విష్ణు-మహేశ్వరుల ఏకత్వానికి చిహ

# మహిళలకు బహుమతులు ప్రధానం చేసిన మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

మేకార్తి దినపత్రిక మార్చి 7 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



మహిళా దినోత్సవం సందర్భంగా చేర్యాల టౌన్ అధ్యక్షురాలు వంగ జయప్రద ఆధ్వర్యంలో చేర్యాల టౌన్,మండలంలోని మహిళలందరికీ చీరల పంపిణీ కార్యక్రమం చేసిన జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే, కొమ్మూరి ప్రతాప్ రెడ్డి. కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు అని రంగాల్లో ముందుండాలని విద్య,ఉద్యోగం, రాజకీయ0, క్రీడలు వంటి అన్ని రంగాల్లో ముందుకు సాగుతున్నారని, వారి ధైర్యం పట్టుదల మన అందరికీ ప్రేరణ, మహిళలను గౌరవించడం సమాన అవకాశాలు ఇవ్వడం మనందరి బాధ్యత అని అందరం కలిసి మహిళా అభివృద్ధికి తోడ్పడాలని, మహిళ అనేది కేవలం ఒక వ్యక్తి కాదు, ఒక శక్తి.ఆమె తల్లిగా ప్రేమను, గురువుగా జ్ఞానాన్ని, నాయకురాలిగా ధైర్యాన్ని సమాజానికి అందిస్తుంది అని వాక్యానించారు, ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి దాసరి కళావతి, మహిళా నాయకురాలు, చేర్యాల కౌన్సిలర్ కొమ్ము రాజేశ్వరి,ఎండి షరీఫా బేగం,సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి, ముత్యాల తేజ, ఏఎంసి చైర్మన్ నల్లనాగుల శ్వేత,మాజీ కౌన్సిలర్ తుమ్మలపల్లి లీల, చేర్యాల మండల పార్టీ అధ్యక్షురాలు రేకులపల్లి విజయలక్ష్మి, జంగిటి(తొల్ల)రాజేశ్వరి,చెరుకు సుమలత,మాజీ సర్పంచ్ సనాది సబిత,గుస్క వసంత, సందిటి లక్ష్మి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, చిట్యాల సర్పంచ్ కృష్ణ లీల, ఐనాపూర్ సర్పంచ్ ఎరుపుల కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## కాగ్నిజెంట్ (ధ్యేయ) స్కాలర్‌షిప్‌కు ఎంపికైన జెడ్పీహెచ్ఎస్. పెద్దమ్మగడ్డ విద్యార్థినులు





మేకార్తి దినపత్రిక మార్చి 7 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

సిద్దిపేట జిల్లా చేర్యాల మండల కేంద్ర జెడ్పీహెచ్ఎస్ పెద్దమ్మగడ్డ పాఠశాలకు చెందిన 7వ తరగతి విద్యార్థినులు పుట్ట ప్రణవి మరియు సాజిదా ప్రముఖ ఐటి సంస్థ కాగ్నిజెంట్ నిర్వహిస్తున్న ధ్యేయ స్కాలర్‌షిప్ మరియు ఇంటర్న్‌షిప్ కార్యక్రమానికి ఎంపికయ్యారు. ఈ కార్యక్రమం ద్వారా ఎంపికైన విద్యార్థులకు వారి పట్టభద్రుల చదువు పూర్తయ్యే వరకు ఆన్‌లైన్ ద్వారా వివిధ రంగాలలో శిక్షణ, మార్గదర్శకత్వం మరియు అవసరమైన విద్యా సహాయం అందించనున్నారు. విద్యార్థుల భవిష్యత్తు అభివృద్ధికి ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడనుందని నిర్వాహకులు తెలిపారు. పాఠశాలప్రధానోపాధ్యాయులు వి. సురేష్ కుమార్ మాట్లాడుతూ, తమ పాఠశాల విద్యార్థినులు ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి ఎంపిక కావడం గర్వకారణమని అన్నారు. విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం వల్లే ఈ విజయాన్ని సాధించగలిగారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రణవి మరియు సాజిదాను అభినందించారు.

## శ్రీ వాణీ స్కూల్ లో ముందస్తుగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహణ





మే కార్తిదినపత్రిక సిద్దిపేట జిల్లా బ్యూరో ఇంచార్జ్ తాళ్ళ రవీందర్ రెడ్డి మార్చి 7 సిద్దిపేట

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం రోజు స్థానిక శ్రీవాణి స్కూల్ భారత్ నగర్ లో ముందస్తుగా మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయురాళ్ల కోసం ప్రత్యేకంగా ఆటల పోటీలు నిర్వహించారు. ఆటలో గెలుపొందిన ఉపాధ్యాయురాళ్లకు డైరెక్టర్ సి. హెచ్. సత్యం బహుమతులు అందజేసి అనంతరం ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ, మహిళలు కుటుంబానికి మాత్రమే కాకుండా సమాజ అభివృద్ధికి కూడా కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ప్రతి రంగంలో మహిళలు తమ ప్రతిభను చాటుకుంటూ ముందుకు సాగడం సమాజానికి గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. మహిళా దినోత్సవ సందర్భంగా ఉపాధ్యాయురాలు కేక్ కట్ చేసి పరస్పర శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ తమ ఆనందాన్ని పంచుకున్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాళ్లు పాల్గొన్నారు

## బిజెపి నాయకుల నిరసన..

.

**- బిజెపి మండల అధ్యక్షులు కోడె రమేష్ ఆధ్వర్యంలో..**

.




మేకార్తిదినపత్రిక మార్చి7 గంభీరావుపేటమండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లాగంభీరావుపేట భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో ఆఫీస్ ముందు ఎన్నికలకు ముందుఅబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయాలని నిరసన ఆఫీస్ ముద్దు బైఠాయించి నిరసన తెలిపి వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు వారితో సెల్ వాజిద్ హుస్సేన్ మండల ప్రధాన కార్యదర్శి మలేష్ యాదవ్ సర్పంచ్ పొన్నాల మహేష్ ఉపాధ్యక్షులు నర్సింలు మోహన్ కార్యదర్శి స్వామి కృష్ణ కాంత్ యాదవ్ డాక్టర్ సత్యనారాయణ బండ దేవయ్య లింగం అంజన్ రావు శ్రీనివాస్ దేవేందర్ యాదవ్ ఎల్లం శ్రీనివాస్ నరేష్ తిరుపతి పిట్ల రాజేష్ మహేష్ రాకేష్ నవీన్ నాయకులు పాల్గొన్నారు

# నూతన కోర్టు బిల్లింగ్ నిర్మాణానికి భూమి పూజ









**- అన్ని వసతులతో నూతన కోర్టు భవన సముదాయం**
**- కక్షిదారులకు సత్వర న్యాయం సౌలభ్యాలు**
**- రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరిష్ కుమార్ సింగ్**
**- సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నూతన కోర్టు బిల్డింగ్ సముదాయానికి నిర్మాణానికి భూమి పూజ**
**- వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేసిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి**
**- కార్యక్రమానికి హాజరైన హైకోర్టు న్యాయ మూర్తులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి, కలెక్టర్, ఎస్పీ**

మేకార్తి దినపత్రిక మార్చి - 07 మార్చ్ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

కక్షిదారులకు సత్వర న్యాయం అందించేందుకు అన్ని వసతులతో నూతన కోర్టు భవన సముదాయాలు నిర్మిస్తున్నామని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరిష్ కుమార్ సింగ్ తెలిపారు. సిరిసిల్లలో సుమారు 5 ఎకరాల విస్తీర్ణంలో రూ.81 కోట్ల 60 లక్షల వ్యయంతో 12 రకాల న్యాయస్థానాలు సెల్లార్తోపాటు టెన్ ఫ్లస్ టు శైలిలో నిర్మాణానికి శనివారం భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించగా, రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరిష్ కుమార్ సింగ్ వర్చువల్ విధానంలో శంకుస్థాపన లో పాల్గొనగా, సిరిసిల్లలో హైకోర్టు న్యాయమూర్తి కం జిల్లా కోర్టు పరిపాలన న్యాయమూర్తి జస్టిస్ ఎన్ తుకారాంజీ, జస్టిస్ కె లక్ష్మణ్, జస్టిస్ విజయసేన్ రెడ్డి, జస్టిస్ నందికొండ నర్సింగరావు, జస్టిస్ ఇవి వేణుగోపాల్, జస్టిస్ పుల్లా కార్తీక్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి పీ నీరజ, కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్వ మత ప్రార్థనలు చేసి.. శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వర్చువల్ విధానంలో రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరిష్ కుమార్ సింగ్ మాట్లాడుతూ.. రాజ్యాంగం కల్పించిన హక్కుల పరిరక్షణకు కృషి చేయాలన్నారు. నూతన కోర్టు భవన సముదాయం అన్ని కోర్టుల నిర్వహణకు సరిపోయే విధంగా ఉంటుందని వెల్లడించారు. నూతన కోర్టులో మౌలిక వసతులతోపాటు తగినంత సిబ్బంది ఉండాలని సూచించారు సిరిసిల్ల జిల్లాకు భౌగోళికంగా, పరిపాలన పరంగా ప్రాముఖ్యత ఉందని, వ్యవసాయం జీవనోపాధితో అభివృద్ధి చెందుతున్న జిల్లా అని పేర్కొన్నారు. ఇక్కడ చేనేత పరిశ్రమ ఎంతో ప్రసిద్ధి పొందింది అని పేర్కొన్నారు. నూతన కోర్టు భవన సముదాయంతో కోర్టు కు వచ్చే కక్షి దారులకు సత్వర న్యాయం లభించాలని, ఈ దిశగా న్యాయవాదులు, న్యాయ మూర్తులు సమర్థవంతంగా పని చేయాలని సూచించారు. జిల్లా కోర్టులో 13 వేల కేసులు పైగా కేసులు పెండింగ్ లో నున్నట్లు తెలిపారు. పెండింగ్ కేస్ ల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ద చూపాలని, సంబంధిత అధికారులు సమన్వయముతో పని చేయాలని ఆదేశించారు.

### న్యాయవ్యవస్థపై విశ్వాసం మరింత బలోపేతం

ఈ నూతన కోర్టు భవన నిర్మాణం ప్రజల్లో న్యాయవ్యవస్థపై విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసే కొత్త అధ్యాయానికి నాందిగా నిలుస్తుందని హైకోర్టు న్యాయమూర్తి కం జిల్లా కోర్టు పరిపాలన న్యాయమూర్తి జస్టిస్ ఎన్ తుకారాంజీ పేర్కొన్నారు. రాజ్యాంగం అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రతి పౌరుడికి సామాజిక న్యాయం అందేలా న్యాయవ్యవస్థ పని చేయాలన్నారు. ప్రతి పౌరుడు న్యాయస్థానాన్ని ఆశతో, నమ్మకంతో ఆశ్రయించేలా వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. నూతన కోర్టు భవనం నిర్మాణం ద్వారా మౌలిక సదుపాయాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ప్రజలకు మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా సేవలు అందేలా అవకాశం ఏర్పడుతుందని వివరించారు. ఇది కేవలం ఒక భవనం మాత్రమే కాకుండా రాజ్యాంగ విలువలను కాపాడే న్యాయవ్యవస్థకు ఉన్న నిబద్ధతకు ప్రతీకగా నిలుస్తుందని చెప్పారు. నిష్పక్షపాతం.. నైతిక విలువలు కాపాడడం అత్యంత ముఖ్యమని ఆ దిశగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. సామాజిక న్యాయం, న్యాయ పరిపాలన, సమానత్వం, నాణ్యమైన న్యాయ సేవలు అందేలా న్యాయమూర్తులు, న్యాయవాదులు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. బార్ సభ్యులు సత్యాన్ని వెలికితీసే బాధ్యతతో పని చేస్తూ ప్రజలకు న్యాయం అందేలా అంకితభావంతో ముందుకు సాగాలని సూచించారు.

### సిరిసిల్ల జిల్లా సంపదకు కేంద్రం, చరిత్రకు నిలయం

రాజన్న సిరిసిల్ల జిల్లా చరిత్ర, సంస్కృతి, పరిశ్రమలతో ప్రసిద్ధి పొందిన ప్రాంతం అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పీ నీరజ పేర్కొన్నారు పెద్ద టెక్స్టైల్ పవర్ లూమ్ కేంద్రంగా ఎదిగి వేలాది కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్నదని చెప్పారు. సిరిసిల్లను పవర్‌లూమ్ నగరంగా కూడా పిలుస్తారనీ. ఇక్కడ వేలాది మంది నేత కార్మికులు పగలు రాత్రి శ్రమించి దేశవ్యాప్తంగా పేరు పొందిన వస్త్రాలను తయారు చేస్తున్నారని తెలిపారు. సిరిసిల్లలో ఉన్న వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయం దేశంలో ప్రసిద్ధి చెందిన పవిత్రక్షేత్రాలలో ఒకటి. ప్రతి సంవత్సరం వేలాది మంది భక్తులు ఇక్కడికి వచ్చి స్వామివారిని దర్శించుకుంటారనీ. ఈ ఆలయం ఈ ప్రాంతానికి చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను తెచ్చిపెట్టిందనీ తెలిపారు. సిరిసిల్ల జిల్లా ప్రత్యేకతల్లో నేత కార్మికుల పాత్ర ఎంతో గొప్పదన్నారు. ఇక్కడి నేత కార్మికులు తయారు చేసే చీరలు, పాఠశాల విద్యార్థుల యూనిఫామ్‌లు, ఇతర వస్త్రాలు దేశవ్యాప్తంగా గుర్తింపు పొందాయని, వేలాది కుటుంబాలు ఈ టెక్స్టైల్ పరిశ్రమపై ఆధారపడి జీవనం సాగిస్తున్నాయని చెప్పారు. అందుకే సిరిసిల్లను చరిత్ర, ఆధ్యాత్మికత, పరిశ్రమలు కలిసిన సంపద నగరంగా పేర్కొంటారని గుర్తు చేశారు. తెలంగాణలో అభివృద్ధి, సంస్కృతి, కార్మికుల కృషికి ప్రతీకగా నిలిచిన సిరిసిల్ల ఒక ముఖ్యమైన జిల్లాగా ప్రఖ్యాతిగాంచిందని పేర్కొన్నారు.

### ల్యాప్ టాప్ లు పంపిణీ..

జిల్లా సంక్షేమశాఖ ఆద్వర్యంలో దివ్యాంగ డిగ్రీ, ఉన్నత విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు ల్యాప్ టాప్ లు, దివ్యాంగులకు బ్యాటరీ వీల్ చైర్లు, ఎంపవర్ కార్ట్ లు హై కోర్టు న్యాయమూర్తులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి, కలెక్టర్, ఎస్పీతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిన్నారుల, విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఇచ్చారు.

### హైకోర్టు న్యాయమూర్తులకు సన్మానం

అనంతరం హై కోర్టు న్యాయమూర్తులను జిల్లా కోర్టులు, బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాధ్యులు, జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, అదనపు ఎస్పీ చంద్రయ్య, వ అదనపు జిల్లా జడ్జి శ్రీమతి.బి.పుష్పలత, పోక్సో కోర్టు న్యాయమూర్తి రాధిక జైస్వాల్, సీనియర్ సివిల్ జడ్జి, సిరిసిల్ల - కమ్ - శీూజ: కార్యదర్శి, ఋూూ శ్రీ.పి.లక్ష్మణాచారి, సీనియర్ సివిల్ జడ్జి, వేములవాడ శ్రీ. అజయ్ కుమార్ జాదవ్, ఆర్డీఓ వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీ.ప్రవీణ్, వేములవాడ జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి జ్యోతిర్మయి, సిరిసిల్ల అదనపు జూనియర్ సివిల్ జడ్జిలు శ్రీమతి. కావేటి సృజన, మిస్.గడ్డం మేఘన, సిరిసిల్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు జూపల్లి శ్రీనివాసరావు, వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ.గుడిసె సదానందం, డీఎస్పీ నాగేంద్రచారి, తహసీల్దార్ మహేష్ కుమార్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, గవర్నమెంట్ ప్లీడర్స్, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ స్పూర్తితో డ్రగ్స్,గంజాయి, మాధకద్రవ్యాలకు వ్యతిరేకంగా ఉద్యమిద్దం

**- ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్స్ విడుదల**

మేకార్తి దినపత్రిక కరీంనగర్ టౌన్ రిపోర్టర్, మంద జయ ప్రకాష్ రెడ్డి.

దేశం కోసం ప్రాణాలర్పించిన షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 95వ వర్ధంతి సందర్భంగా అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో వర్ధంతి పురస్కరించుకొని గీతా భవన్ చౌరస్తాలో వాల్ పోస్టర్స్ విడుదల చేశారు. ఆనంతరం ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి భామండ్లపల్లి యుగంధర్ మాట్లాడుతూ. షహీద్ భగత్ సింగ్,రాజ్ గురు, సుఖ్ దేవ్ లు దేశ స్వాతంత్ర్యం కోసం ఉరికొయ్యలను సైతం లెక్కచేయకుండా, భవిష్యత్తు తరాల కోసం బ్రిటీష్ ముష్కరులను ఎదిరించి వీరోచిత పోరాటాలు చేసి వీరమరణం పొందరన్నారు. కానీ, భగత్ సింగ్ కలలుగన్న స్వరాజ్య ఆకాంక్షలకు అనుగుణంగా నేటి విద్యార్థులు,యువత పయనుంచడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. దేశానికే ఆదర్శప్రాయుడైన భగత్ సింగ్ స్పూర్తితో నేటి యువత చెడు మార్గాలను,చెడు అలవాట్లను విడనాడాలని వారు పిలుపునిచ్చారు. కుల,మతాలకు అతీతంగా ధనిక, పేద తారతమ్యాలు లేని, అవినీతి రహిత సమసమాజ స్థాపన కలలుకన్నాడని వారు అన్నారు. మతోన్మాద ముక్త భారతం సాధించడానికి భగత్ ఆలోచనలు, ఆయన చూపిన కార్యచరణ, మనకు తరగని స్పూర్తిగా నిలుస్తాయన్నారు. మతోన్మాద రాజకీయాలను సమూలంగా ఓడించడమే భగత్ సింగ్ కు నేటితరం అందించగలిగే నిజమైన నివాళి అని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర చంచాల మురళి పెనుమల్ల భాస్కర్ అవినాష్ రాజేష్ ఎండి రెహాన్ ఎస్ అరవింద్ కే సాగర్ ఎస్ మనోజ్ ఎస్ శివరాం గౌతమ్ అనిల్ సాయి ప్రణీత్ అనిల్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.



## భారతీయ జనతా పార్టీ పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ అభియాన్



మేకార్తి దినపత్రిక, మార్చ్ 07 ముస్తాబాద్

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు బూత్ స్థాయి నుండి పార్టీని పటిష్టం చేయడమే లక్ష్యంగా ప్రశిక్షణ అభియాన్ కార్యక్రమాన్ని 07/03/26 సాయంత్రం 4 గంటల నుంచి 08/03/26 సాయంత్రం 4 గంటలకు వరకు నిర్వహించటం జరుగుతుంది మండల అధ్యక్షులు సౌల్ల క్రాంతి పేర్కొన్నారు..

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి జిల్లా ఇంచార్జీ మోహనరెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శీలం రాజు మరియు మల్లారాపు సంతోష్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ అంజగౌడ్, అవునూర్ సర్పంచ్ రవి మండల ప్రధాన కార్యదర్శి గోపి, మండల సీనియర్ నాయకులు శ్రీనివాస్ రావు, కోలా క్రిష్ణ, మెంగని మహేందర్, ఏళ్ల గిరిధర్ రెడ్డి, చిగురు వెంకన్న, గూడ బాలరెడ్డి, పిట్ల వినయ్, అనిల్ మహేష్ దీటి సత్తయ్య, జిల్లెళ్ళ మల్లేశం, మీసా స్వామి పాల్గొన్నారు

## కేటీఆర్ కానుక గిఫ్ట్ ఏ స్మైల్ భాగంగా విద్యార్థులకు ప్యాడ్లు పెన్నులు పంపిణీ



మేకార్తి దినపత్రిక, మార్చు 06 ముస్తాబాద్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల నామా పూర్ మోడల్ స్కూల్లో ఈరోజు పదో తరగతి వార్షిక పరీక్షలు రాయబోతున్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ చిరుకానుక , గిఫ్ట్ ఏస్మైల్ ద్వారా విద్యార్థులకు ప్యాడ్ లు పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. ముందుగా టెన్త్ విద్యార్థులకు కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ఆత్మవిశ్వాసంతో ఒత్తిడి లేకుండా పరీక్షలు రాసి విజయం సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నామాపూర్ శాఖ గ్రామ అధ్యక్షులు తాడేపు అనిల్ ఉపాధ్యక్షులు ఆకారం బాలచంద్రు ము చిప్పలపల్లి సర్పంచ్ మాచేటి లక్ష్మణ్ మాజీ సర్పంచ్ తాడేపూ ఎల్లం మాజీ ఎం ఏఎంసీ వైస్ చైర్మన్ కోమటి రాజమల్లు మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి పట్టివేత ఇద్దరు అరెస్ట్ కేసు నమోదు రిమాండ్ కు తరలింపు.

**- సిరిసిల్ల రూరల్ సిఐ కదిరే నాగేశ్వర రావు**



మేకార్తి దినపత్రిక మార్చి 7

ఇల్లంతకుంట మండలంలో తరచూ ఇద్దరు వ్యక్తులు గంజాయి సేవిస్తూ, అమ్ముటకు ప్రయత్నిస్తున్న వ్యక్తులు మండలంలోని రామోజీపేట గ్రామానికి చెందిన చింతమడక అజయ్ మరియు పెద్దలింగాపూర్ గ్రామానికి చెందిన కోడిముంజ సాయి అనే ఇద్దరు వ్యక్తులు స్నేహితులు వీరు గత కొంతకాలంగా గంజాయి సేవిస్తూ అలాగే చుట్టుపక్కల గ్రామాలలో యువతకు గంజాయిని చేరవేస్తూ డబ్బులు సంపాదించుకుంటున్నారు. అదే క్రమంలో శనివారం రోజున గంజాయినీ అమ్ముటకు రాగా అనంతారం శివారులో పట్టుకొని వారి వద్ద నుండి 65 గ్రాముల గంజాయిని సీజ్ చేసి కేసు నమోదు చేయగా తదుపరి విచారణ చేపట్టిన సిరిసిల్ల రూరల్ సిఐ కదిరె నాగేశ్వరరావు నిందితులను జ్యుడీషియల్ కస్టడీ నిమిత్తం రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు..

## మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా వరంగల్‌లో మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ

మేకార్తి దినపత్రిక మార్చి 7



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ మహిళా ప్రజాసేవకులను సన్మానించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఇందిర మహిళా శక్తి పథకం కింద కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పలువురు అధికారులు, కార్పొరేటర్లు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు. మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించేందుకు ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని మంత్రి తెలిపారు. ఈ పథకం ద్వారా మహిళలు స్వయం ఉపాధి పొందుతూ కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చుకోవాలని ఆమె ఆకాంక్షించారు.

## అంగన్వాడి కేంద్రంలోపిల్లలకు నాణ్యమైన పౌష్టికహారం అందించాలి....

**- సర్పంచ్ బండ సుకన్య...**

మేకార్తి దినపత్రిక మార్చి 7 గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ముస్తఫానగర్ గ్రామంలో గల అంగన్వాడి కేంద్రాన్ని శనివారం రోజు పర్యవేక్షించారు. అంగన్ వాడి కేంద్రాలలోని వంటగదిలను పరిశీలించారు. సర్పంచ్ సుకన్య మాట్లాడుతూ అంగన్ వాడి కేంద్రాలను గర్భిణీలు బాలింతలు పిల్లలు పౌష్టికాహారం అందించాలని తెలిపారు అంగన్ వాడి కేంద్రాల ద్వారా అందించే కోడిగుడ్లు బాలామృతం, అన్నం ఇతర పోషకాహారాన్ని సక్రమంగా అందించాలని, టీచర్లు సమయపాలన పాటించాలని, సెంటర్లలో ఎమన్నా సమస్యలు తమ దృష్టికి తీసుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్ తుమ్మల రేఖ, ఉప సర్పంచ్, శివంది దేవయ్య, వార్డ్ సభ్యులు కృష్ణ కాంత్ యాదవ్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## రక్త దానం చేసిన కానిస్టేబుల్.

మేకార్తి దినపత్రిక మార్చి 7
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.




సిద్ధిపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఒక వ్యక్తికి అత్యవసరంగా ఏ పాజిటివ్ రక్తం అవసరమని తెలుసుకున్న సిద్ధిపేట త్రీ టౌన్ పోలీస్ కానిస్టేబుల్ శ్రీనివాస్ తక్షణమే స్పందించి మానవత్వాన్ని చాటుకున్నారు.

సిద్ధిపేట నివాసి అయిన ఒక వ్యక్తికి రక్తం తక్కువగా ఉండటంతో, అత్యవసరంగా రక్తం కావాలని మిత్రుల ద్వారా కానిస్టేబుల్ శ్రీనివాస్ కి సమాచారం అందింది. విధి నిర్వహణలో ఉండి కూడా, సమాచారం అందిన వెంటనే స్పందించిన ఆయన, హుటాహుటిన ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్‌కు చేరుకున్నారు. సమయానికి రక్తదానం చేసి సదరు వ్యక్తి ప్రాణాలను కాపాడటంలో కీలక పాత్ర పోషించారు.

## కస్తూర్బా గాంధీ బాలికల విశ్వవిద్యాలయంలో వైద్య శిబిరం.....



మేకార్తి దినపత్రిక మార్చి7 గంభీరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా కేజీబీవీ రెసిడెన్షియల్ హాస్టల్లో వైద్య శిబిరం నిర్వహించారు. మొత్తం 261 మందిని పరీక్షించి మందులు అందించారు ఈ కార్యక్రమంలో విద్యార్థినిలకు సిపిఆర్ పై అవగాహన మరియు వ్యక్తిగత పరిశుభ్రత పై నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లు గారి పద్మ ఉప సర్పంచ్ కమలాకర్ రెడ్డి డాక్టర్ లు అభినయ్, పుష్ప, అఖిల్, అరుణ ప్రిన్సిపాల్ వసంత కళాశాల సిబ్బంది మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## మహిళా దినోత్సవ పాటను ఆవిష్కరించిన తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ వెన్నెల

మేకార్తి దినపత్రిక మార్చి 7
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



ఆడపిల్ల అంటే అబల కాదని సభల ఉండాలని మహిళలు మార్కెట్లో కొనె సరుకులు కాదని విద్యాలయాల్లో సరస్వతి పుత్రికలని తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్మన్ డాక్టర్ జివి వెన్నెల గద్దర్ అన్నారు, శుక్రవారం హైదరాబాదులోని సాంస్కృతిక సారధి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని 33 జిల్లాల నుండి వచ్చిన మహిళా కళాకారులు పాల్గొనగా కొమురవెల్లి మండలం ఐనాపూర్ గ్రామానికి చెందిన సాంస్కృతిక సారథి కవి గాయకులు పిన్నింటి రత్నం స్వీయ రచనలో అమ్మనే ఈ అవనికంత వెలుగునిచ్చే వెన్నెల అనే ప్రత్యేక గీతాన్ని రాయగా తీగుల్ గ్రామానికి చెందిన కళాకారుడు డాక్టర్ పస్నీర్ శ్రీనివాస్ ఈ ప్రత్యేక గీతాన్ని ఆలపించగా భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ డాక్టర్ ఏనుగు నరసింహ రెడ్డి ఐఏఎస్ మరియు సారధి ఈవో విజయ్ కుమార్ తో కలిసి సాంస్కృతిక సారథి చైర్మన్ డాక్టర్ జివి వెన్నెల గద్దర్ ఈ పాటను ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమంలో సారధి గజ్వేల్ టీం లీడర్ పిల్లిట్ల శ్యామ్ సుందర్, హుస్నాబాద్ టీమ్ లీడర్ స్నేహ, సీనియర్ కళాకారుడు పుల్లూరు యాదగిరి, ఎల్ల సిద్దులు, తండ బిక్షపతి, గెంటే హరిప్రసాద్, సనవాల కనకయ్య, పిన్నింటి ప్రకాష్, క్రాంతి కుమార్, మహిళా కళాకారులు, రాజమణి, శైలజ, సౌమ్య, మంజుల తదితరులు పాల్గొన్నారు,

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక.



మేకార్తి దినపత్రిక మార్చి 7 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

రసులాబాద్ గ్రామంలో గ్రామ సర్పంచ్ పచ్చిమడ్ల అనూష స్వామి గౌడ్ ఆధ్వర్యంలో "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక " కార్యక్రమంలో రెండవ రోజు భాగంగా ప్రభుత్వ స్కూల్ ఆవరణంలో శుభ్రం చేయడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీ ఓ శ్రీనివాస్ వర్మ విచ్చేయడం జరిగింది. వారు మాట్లాడుతూ ప్రభుత్వం 99 ప్రణాళికలో భాగంగా గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుదర్శన్ మాజీ సర్పంచ్ స్వామి గౌడ్ వార్డు సభ్యులు లక్ష్మి పరశురాములు పంచాయతీ కార్యదర్శి బానర్సయ్య స్కూల్ టీచర్ సుప్రియ రమేష్ ఏఎన్ఎం స్వప్న ఆశ వర్కర్ స్వరూప గ్రామస్తులు భాను స్వామి గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీపీఎస్ శభాష్ గూడెం లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



మేకార్తి దినపత్రిక మార్చి 7 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఎంపిపిఎస్ శభాష్ గూడెంలో ఘనంగా నిర్వహించడం జరిగినది..పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరాటి సంతోష్ మరాటి అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలో పాఠశాల ఉపాధ్యాయినిలు సోమారపు రేణుక, బండ కింది స్వప్న మరియు మధ్యాహ్న భోజన సిబ్బంది మంజ సత్యలక్ష్మి మంజ నర్సమ్మ మరియు స్కావెంజర్ మేకల రాణి కు చిరు సన్మానం చేసి గౌరవించుకోవడం జరిగింది. ఈసందర్భంగా ఉపాధ్యాయులు సంతోష్ మరాఠీ మరియు మోహన్ బాబు మాట్లాడుతూ సృష్టికి మూలం మహిళా కావున మాతృదేవోభవ అని అంటాము,మరి అట్లాంటి మహిళలను గౌరవించుకోవడం మనందరి బాధ్యత అని గుర్తుంచుకోవాలని తెలియజేశారు.

# స్వపరిపాలన దినోత్సవం.

మేకార్తి దినపత్రిక మార్చి 7 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

కడవేర్గు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. పదో తరగతి విద్యార్థి జల్లిహర్షవర్ధన్ డిఈఓ గా పొన్నలావణ్య ప్రధానోపాధ్యాయులుగా,ఆఫీసు సబార్డినెట్ గా సంపత్,శశిధర్ ఇతర విద్యార్థులు ఉపాధ్యాయులుగా వివిధ అధికారులుగా వేషధారణ గావించి ఒకరోజు స్వపరిపాలన కొనసాగించారు. విద్యార్థులే ఉపాధ్యాయులు అయిన వేళ స్వపరిపాలన దినోత్సవం పలువురిని అలరించింది. తదనంతరం జరిగిన బహుమతి ప్రదానోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజమణి పాల్గొని విద్యార్థులు చిన్నతనం నుంచే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. ఈ అనుభవంతో నిజ జీవితంలో తమతమ బాధ్యతలను సమర్థంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రథమ బహుమతి హేమ,సంధ్య మరియు ద్వితీయ బహుమతి శరణ్య,ప్రవళికలు మరియు ప్రత్యేక బహుమతి సహస్ర అందుకున్నారు. స్వపరిపాలనలో ఉపాధ్యాయులుగా అనిల్,రంజిత్,శ్రవణ్,చరణ్,శిరీష,శివరాజు,లవకుమార్, అఖిల్ లు వ్యవహరించారు. ఉపాధ్యాయులు రమేశ్, కృష్ణమూర్తి,చంద్రశేఖర్ రావు,రామకృష్ణ, లింగయ్య, కాంతి కృష్ణ, అరుణ, సాజిదా, మమత, ప్రీతి పాల్గొన్నారు.




## కేటీఆర్ కానుక గిఫ్ట్ ఏ స్మైల్ విద్యార్థులకు ప్యాడ్లు పెన్నులు పంపిణీ...

**- సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి. పంపిణీ...**

మేకార్తి దినపత్రిక, మార్చ్ 07 గంభీరావుపేట్ మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట్ మండలం దమ్మన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ సహకారంతో ( గిఫ్ట్ ఏ స్మైల్ ) సర్పంచ్ దుంపల చంద్రశేఖర్ రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు అందజేయడం జరిగిందని ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బోయన్న గారి నారాయణ ఈ సందర్భంగా సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ 100శాతం ఫలితాలతో అత్యధిక మార్కులు సాధించి పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు ఇట్టి కార్యక్రమంలో ఉపసర్పంచ్ హమీద్ మాజి ఏఎంసీ చైర్మన్ హనుమంత రెడ్డి టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కొలనూరు వేణు వార్డు సభ్యులు గొల్లపల్లి స్వామి గ్రామ ప్రముఖులు ఉపాధ్యాయులు విద్యార్థిలు పాల్గొన్నారు

# భార్యను హత్య చేసిన కేసులో భర్తకు జీవిత ఖైదు

మేకార్తి దినపత్రిక మార్చి 7

కొత్తగూడెం లీగల్:: భార్యను హత్య చేసిన కేసులో భర్తకు జైలు శిక్ష విధిస్తూ కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ శుక్రవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా... చుంచుపల్లి మండలం విద్యానగర్ కు చెందిన లాకవత్ సైదులు తన పెద్ద కూతురైన స్నేహా ను క్రితము ఖమ్మం జిల్లా, ప్రస్తుతం మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం పుల్లూరు గ్రామం కట్టుకుంట తండా నివాసి అయిన భూక్య శ్రీధర్ కు ఇచ్చి 2021 జులై 30 న వివాహం జరిపించినారని వారం రోజుల వరకు బాగానే ఉన్నారని భర్త అత్త మామ వేధింపులు భరించలేక ఇంటికి పంపించగా భరించలేక తన ఇంటికి వచ్చిన తర్వాత విషయం సర్ది చెప్పి కుటుంబ సభ్యులతో మాట్లాడి పంపించినారు. అయినా కూడా వారి ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదని మూడు నెలల క్రితం మా ఇంటికి వచ్చి ఇంటి వద్దనే ఉంటుందని 2, 23 మే 25 తాను తన భార్య కావేరి కూలి పనులకు వెళ్లారు తన ఇంట్లో తన పెద్ద కూతురు స్నేహ చిన్న కూతురు నీలా కొడుకు డేవిడ్ లను ఇంటి వద్ద ఉంచి వెళ్ళినారూ . 2023 మే 20 న. ఉ 11 గంటల ప్రాంతంలో భూక్య శ్రీధర్ పెట్రోల్ తో వచ్చి తన పెద్ద కూతురు అయిన స్నేహ పై పెట్రోలు పోసి నిప్పంటించాడని తన చిన్న కూతురు నీల పక్కింటి లక్ష్మీనారాయణ సెల్ ఫోన్ ద్వారా తన భార్యతో చెప్పగా తన భార్య తనకు చెప్పినదని కాలిన గాయాలతో పడి ఉండగా ఇంటికి వచ్చి చూసి గాయాల తో ఉన్న నా కూతురూ ను హాస్పిటల్ కు తీసుకెళ్లి ట్రీట్మెంట్ చేసిన తదుపరి చనిపోయినదని, గార్ల మండలం, పుల్లూరు గ్రామం, కట్టుకుంట తండాకు చెందిన తన భర్త భూక్య శ్రీధర్,అత్త భూక్య అచ్చమ్మ మామ భూక్య బాసు, భాస్కర్ ల పై చుంచు చుపల్లి పోలీస్ వారికి ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్సై కే. సుమన్ కేసు నమోదు చేసుకున్నారు. అప్పటి ఇన్స్పెక్టర్ ఏ. రమాకాంత్ దర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. కోర్టులో 17 మంది సాక్షులను విచారించిన విచారించారు. భూక్య శ్రీధర్ పై నేరం రుజువు కాగా అతనికి జీవిత ఖైదు మరియు వెయ్యి రూపాయల జరిమానా, జరిమానా చెల్లించని యెడల 6 నెలల శిక్ష విధిస్తూ భూక్య అచ్చమ్మ భూక్య బాసు ఏ భాస్కర్ ల పై నేరం రుజువు కానందున కేసు కొట్టివేశారు. ప్రాసిక్యూషన్ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వి.డి. లక్ష్మి నిర్వహించారు. కోర్టు నోడల్ ఆఫీసర్ ఎస్సై డి. రాఘవయ్య, కోర్టు లైజాన్ ఆఫీసర్ ఎన్ .వీరబాబు (కోర్టు డ్యూటీ ఆఫీసర్) హెచ్. సి.లు లచ్చూ , పి సుమన్ లు సహకరించారు.

# బెస్ట్ డిస్ట్రిక్ట్ సెక్రటరీగా లయన్ మహమ్మద్ రఫీ గౌహర్

మేకార్తి దినపత్రిక మార్చి 7



నిన్న జరిగిన లయన్స్ రీజినల్ కాన్ఫరెన్స్‌లో లయన్ మహమ్మద్ రఫీ గౌహర్ కి "బెస్ట్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ" అవార్డు ప్రదానం చేయబడింది.

15 క్లబ్బులు కలిగిన రీజియన్‌కు చెందిన ఈ రీజినల్ కాన్ఫరెన్స్‌ను రీజియన్ చైర్మన్ రాజన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ లయన్స్ క్లబ్బులైన ఆర్మూర్ నవనాథపురం, ఆర్మూర్ గ్రీన్, నిర్మల్, నిర్మల్ వారియర్స్, బాల్కొండ, బాల్కొండ ఫోర్ట్, భీమ్గల్, కమ్మపల్లి తదితర క్లబ్బుల సభ్యులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లయన్ పి. బసవేశ్వరరావు హాజరయ్యారు. అలాగే పీడీజీలు పెంటయ్య ,లయన్ ఈ. వీరేశం, డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సెక్రటరీ మెంబర్, ఫస్ట్ వి.డి.జి విజయలక్ష్మి, సెకండ్ వి.డి.జి నరసింహారాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా లయన్ మహమ్మద్ రఫీ ఉద్దీన్ ఎం.జె.ఎఫ్ (లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ నవనాథపురం) ని బెస్ట్ డిస్ట్రిక్ట్ సెక్రటరీగా ఎంపిక చేసినందుకు క్లబ్ సభ్యులకు మరియు లయన్స్ సభ్యులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకుందాం మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ పనిని ఉపాధి కార్మికులకి దొరకని ద్రాక్ష లాగా దూరం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

మేకార్తి దినపత్రిక మార్చి 7

బూర్గంపాడు మండలం ఎస్టి కాలనీ శ్రీ రాంపురం ప్రాంతంలో ఉపాధి పని చేస్తున్న కార్మికుల్ని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు సందర్శించారు పనిచేస్తున్న ఉపాధి కార్మికుల్ని అడిగి వివరాలు తెలుసుకున్నారు వారు ఆవేదనతో ఎంతో బాధతో తెలిపారు

ఇప్పుడు ఈ పని చేయలేమని అంటున్నారు గతంలో లాగానే ఉపాధి పని చేయించాలి అని కోరుకుంటున్నారు చెబుతున్నారు వారి బాధ వినలేని పరిస్థితి ఉదయం 6:30 కు పోతే మధ్యాహ్నం రెండు గంటల దాకా ఎర్రటి ఎండలో పనిచేయాల్సిన పరిస్థితి వచ్చిందని అపని ప్రాంతంలో టెంట్లు లేవని మేము తీసుకెళ్లిన మంచినీళ్లు ఎండకి బాటిల్స్ లో నీళ్లు సలసల వేడి ఎక్కి ఉండటం వల్ల ఆ నీళ్లు మేము తాగితే చెప్పకూడదు కానీ వంటిల్లు కూడా రాని పరిస్థితుల్లో ఉన్నామని చెప్పారు రెండు ఫోటోలు తీయాల ట ప్రతి మనిషి ఒక్కొక్క మనిషికి రెండుసార్లు ఫోటోలు వారి కంటి చూపు యాప్ లో పడాలం ట అట్టా పడని పక్షంలో ఉపాధి కార్మికులు అక్కడే ఉండాలి. ఏ ఒక్కరికైనా కంటిచూపు సక్రమంగా ఫోటోలు రాకపోతే అందరికీ మాస్టర్లు కట్టు అంతేకాదు కూలీ 150 నుండి 100 పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు బత్తుల మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం ఉపాధి పనిని పూర్తిగా తీసేయాల ని కుట్రలో భాగంగా ఇవన్నీ చేపిస్తున్నారని ఉపాధి కార్మికులు వారంతట వారే పనికి రాకుండా మానేయాలని దురుద్దేశం తోటి ఇవన్నీ పెడుతున్నారని అన్నారుఅంతే కాదు గ్రామ పంచాయతీలకు ఉపాధి పనిని కేటాయించే పరిస్థితి ఇప్పుడు లేదని డైరెక్టుగా కేంద్రం నుండే యాప్ ద్వారా ఉపాధి పనిని చూపిస్తారం ట అంతేకాదు గతంలో కేంద్ర ప్రభుత్వం



10% రాష్ట్రాలకు ఉపాధి పనికి ఖర్చు పెట్టాలని చట్టంలో చెబుతుంది 90% కేంద్ర ప్రభుత్వం ఖర్చు పెట్టాలని చట్టంలో చెబుతుంది కానీ ఇప్పుడు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం 40% రాష్ట్ర ప్రభుత్వాలు భరాంచాల ని 40 శాతం కూడా ఖర్చు పెడితేనే కేంద్రం నుండి 60 శాతం ఇస్తామని చెబుతున్న మోడీ సర్కార్ 40% ఖర్చు పెట్టకపోతే రాష్ట్రాలకు పూర్తిగా జీరో కేంద్రం నుంచి ఉంటుందని ఆ రకంగా ఈ పనిని పూర్తిగా ఉపాధి కార్మికులకి లేకుండ అద్దాని ,అంబానీ వారు ఇద్దరికే ఉపాధి నిధులు కూడా కట్టబెట్టే కుట్రతో బాగానే ఉపాధి పనిని ఈ రకంగా కేంద్ర ప్రభుత్వం ఉపాధి కార్మికులపై బారా లు మోపుతున్నారు అంతేకాదు టీవీ చానల్లో సోషల్ మీడియాలో మోడీ ప్రభుత్వం 125 రోజులు పని కల్పిస్తామని చెబుతుంది కానీ నిధులు కేటాయించకుండా మోసం దగా చేస్తూ బడ్జెట్లో నిధులు లేకుండా రాష్ట్రాలకి ఇవ్వకుండా మీరు 125 రోజులు పని ఎక్కడ చూపిస్తారు పనిచేసిన వారికి డబ్బులు ఎక్కడి నుంచి వస్తాయి ఈమాత్రం కూడా ఆలోచన లేని ప్రభుత్వాలు ఉపాధి కార్మికులపై భారాలు మోపుతున్నారని సరైంది కాదని, వెంటనే ఇలాంటి నిర్ణయాలు వెనక్కి తీసుకోవాలని గతంలో ఉన్న విధంగానే ఉపాధి పనిని నడిపించాలని డిమాండ్ చేస్తున్నా ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు స్వర్ణలత సురేష్ సకురు బేబీ సుభద్ర తార మంగు సత్యవతి తదితరులు పాల్గొన్నారు

# ఎంపీ వద్దిరాజు మనుమరాలు తారుణి అన్నప్రాసన మహోత్సవం శ్రీవెంకటేశ్వర స్వామి సన్నిధిలో

మేకార్తి దినపత్రిక మార్చి 7



బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మనుమరాలు అన్నప్రాసన మహోత్సవం శుక్రవారం ఉదయం జరిగింది. రవిచంద్ర-విజయలక్ష్మీ దంపతుల కుమారుడు నిఖిల్ చంద్ర-అనీల దంపతుల చిన్న కూతురు తారుణి అన్నప్రాసన కుటుంబ సభ్యుల ఆనందోత్సాహాల మధ్య హైదరాబాద్ శ్రీనగర్ కాలనీలోని శ్రీవెంకటేశ్వర స్వామి సన్నిధిలో ఘనంగా జరిగింది.వేద పండితుల మంత్రోచ్ఛరణాల మధ్య జరిగిన ఈ మహోత్సవంలో తారుణి మేనత్త డాక్టర్ గంగుల గంగాభవాని, అమ్మమ్మ రేవతిపద్మ, మేనమామ-అత్తయ్య వరుణ్-సాగరిక,పిన్ని-బాబాయ్ డాక్టర్ గాయత్రి-రాము,అక్క సహస్రిక తదితరులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.ఆ తర్వాత ఎంపీ రవిచంద్ర కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు.వేద పండితులు వారిని శాలువాలతో సత్కరించి ఆశీర్వచనాలు పలికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# దమ్ము పేటలో కామ్రేడ్ మోరంపూడి పుల్లారావు ద్వితీయ వర్ధంతి సభ

మేకార్తి దినపత్రిక మార్చి 7

6-3-2026. శుక్రవారం వారం నాడు. మండల కార్యాలయం సుందరయ్య భవనంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఉమ్మడి ఖమ్మం జిల్లా పార్టీ మాజీ జిల్లా కమిటీ సభ్యులు పూర్వపు సత్తుపల్లి డివిజన్ మాజీ కార్యదర్శి అమర జీవి. కామ్రేడ్ మోరంపూడి పుల్లారావు గారి ద్వితీయ. వర్ధంతి. సభ. మాజీ జిల్లా. కమిటీ సభ్యులు. దొడ్డాలక్ష్మినారాయణ అధ్యక్షతన జరిపారు. మొట్టమొదట. పుల్లారావు చిత్రపటానికి. మండల కార్యదర్శి. మోరంపూడి శ్రీనివాసరావు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు తరువాత జరిగిన సభలో. దొడ్డాలక్ష్మినారాయణ. మోరంపూడిశ్రీనివాసరావులు. మాట్లాడుతూ కామ్రేడ్ పుల్లరావు. ఉక్కు క్రమశిక్షణ కలిగిన. నాయకుడు. ప్రజల మనిషి అనిఅన్నారు. ప్రపంచంలో నే మహత్తరమైన గొప్ప సిధ్ధాంతం కలిగిన. మార్క్సిస్టు. పార్టీ లో చేరి ఎర్ర జెండా భుజాన వేసుకుని. తన ప్రాణం ఉన్నంతవరకు. పార్టీ అభివృద్ధికి కోసం ఎనలేని కృషిచేశారు. వ్యవసాయ కార్మికులు కొరకు పారిశ్రామిక కార్మికుల కొరకు రైతుల కొరకు వారి వారి సమస్యలపై మిలిటెంట్ పోరాటాలు నిర్వహించారని కొనియాడారు ప్రధానంగా ప్రధానంగా దమ్మపేట మండల సిపిఎం ఆఫీస్ నిర్మాణంలో ప్రముఖ పాత్ర పోషించారని. ఒకసంవత్స నర కాలంలో. సుమారు 2000 మంది దాతలను కలిసి ఒక్కో దాత నుంచి ఐదు రూపాయలు నుండి ఒక్క లక్ష రూపాయలు వరకు విరాళాలుగా వసూలు చేసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట డివిజన్ దమ్మపేట మండల పార్టీ ముఖ్య నాయకుల సహకారంతో దమ్మపేట కార్యాలయం నిర్మాణంలో ప్రధాన భూమిక పోషించి పట్టు విడవ కుండ ఒకటిన్నర సంవత్సర కాలంలో బ్రహ్మాండమైన ఆఫీసు నిర్మాణం చేయించి ప్రారంభోత్సవం చేయించారని గొప్ప క్రమశిక్షణ కలిగిన నిబద్ధత కలిగిన కఠోరమైన శ్రమజీవి ఆదర్శనీయుడు మోరంపూడి పుల్లారావు అని ఘనంగా నివాళులర్పించారు ఇంకా ఈ కార్యక్రమంలో ములకలపల్లి



మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు ములకలపల్లి మండల కమిటీ సభ్యులు నిమ్మల మధు పూసుకుంట గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ శాఖ సభ్యులు వార్డు మెంబర్లు ఉమేష్. దినేష్. మంగరాజు వెంకటేశ్వరరావు శ్రీనివాసరావు వెంకట్రావు పుల్లమ్మ మొత్తం తదితరులు పాల్గొన్నారు

# ఎంజేపీ పెద్దాపూర్ పాఠశాలలో 9వ వార్షికోత్సవ దినోత్సవం




మేకార్తి దినపత్రిక మార్చి 7

శుక్రవారం మహాత్మా జ్యోతిబా పూలే పెద్దాపూర్ బాలికల పాఠశాలలో 9వ వార్షికోత్సవ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.మొదటగా జ్యోతి బా పూలే మరియు సావిత్రి బాయి పూలే చిత్రపటాలకు పూల మాలతో సత్కరించి జ్యోతి ప్రజ్వలన గావించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా పరకాల ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జ్ సాయి శరత్,అడిషనల్ జడ్జ్ శ్రీవల్లి శైలజ,గైనకాలజిస్ట్ డాక్టర్ రాధిక,ఆర్ సి ఓ రాజ్ కుమార్,మా ఫౌండేషన్ చైర్మన్ శివప్రసాద్,డి సి పి యు ప్రవీణ్,విజయ్,ఎఫ్ ఎం ఎం ఎస్ ఎస్ ఎస్,కరాటే మాస్టర్ సుమన్ మరియు పెద్దాపూర్ సర్పంచ్ ఎలుకటి రవి,వైస్ సర్పంచ్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఆటలు, పాటలు, డైలాగులు, ప్రసంగాలతో అతిథులను మైమరపించారు. ఈ సందర్భంగా జడ్జి సాయి శరత్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకోవాలని, మార్కుల కన్నా జ్ఞనం ముఖ్యమని,ఎంత ఎక్కువ కష్టపడితే అంత పైకి ఎదగగల మని సూచించారు,అలాగే డా. రాధిక మాట్లాడుతూ విద్యార్థులు కష్టం తో కాకుండా ఇష్టపడి చదవాలి,

# పెనుబల్లిలో జోరుగా అక్రమ ఇసుక దందా

**- అధికారుల కనుసన్నల్లోనే అక్రమ ఇసుక రవాణా జరుగుతుందా ?**
**- ఎందుకు పట్టించుకోని రెవిన్యూ పంచాయతీ పోలీస్ అధికారులు ?**
**- పెనుబల్లి బ్రిడ్జి పునాదుల వద్ద గోతులు... బ్రిడ్జి కూలితే పరిస్థితి ఏంటి ?**
**- అక్రమఅర్జనే ధ్యేయంగా అనుమాతులు లేని ఇసుక వ్యాపారం**

మేకార్తి దినపత్రిక మార్చి 7

భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం పెనుబల్లి గ్రామ పంచాయతీ పరిధిలో అక్రమ ఇసుక వ్యాపారం జోరుగా కొనసాగుతుంది. ప్రతిరోజు 10 ట్రాక్టర్లు ద్వారా ఎస్పి ఆఫీస్ రోడ్డు మీదుగనే పట్టపగలు పదుల సంఖ్యలో కొత్తగూడెం పట్టణంలోకి అక్రమ ఇసుక వ్యాపారం రవాణా జరుగుతుంది. ఏ ఒక్క అధికారి కంటపడకుండానే ఈ అక్రమ ఇసుక వ్యాపారం జరుగుతుందా అని సందేహం వెలిబుచ్చుతున్న ప్రజలు. పాత కొత్తగూడెం నుండి చాతకొండ వెళ్లే మార్గమధ్యలో బ్రిడ్జి పునాదుల వద్ద భారీగా గోతులు తీసి ఇసుకను తోడుతున్నారు దీంతో బ్రిడ్జికి ప్రమాదం పొంచి ఉంది. బ్రిడ్జి కూలితే బాధ్యులెవరు? మాకు ఏమీ సంబంధమే లేనట్టుగా అధికారుల వ్యవహార తీరు ప్రజలకు ఆశ్చర్యం కలిగిస్తుంది. పెనుబల్లి పంచాయతీ ఆఫీస్ ముందు నుండి వెళుతున్న ఎవరూ పట్టించుకున్న పాపాన పోవడం లేదు. పెనుబల్లి గ్రామ పంచాయతీ మొట్టమొదటి పౌరురాలికి తెలిసే వెళు ందా అని సందేహం వెలిబుచ్చుతున్న ప్రజలు. పంచాయతీ సెక్రెటరీ ఇసుక రవాణా కొరకు వివరణ కోరగా మా అనుమతి లేకుండానే ఇసుక రవాణా జరుగుతుందని రెవిన్యూ వారికి తెలియజేసిన వారు పట్టించుకోవడంలేదని అన్నారు.



ఎవరైనా రెవెన్యూ వారికి తెలియజేస్తే వస్తున్నాం అంటూ ముందస్తుగానే ట్రాక్టర్ యజమానులకు తెలియజేస్తున్నారనడంలో ఎటువంటి సందేహం లేదు. అందరూ చూస్తుండగానే పట్టపగలు కొత్తగూడెం పట్టణంలోకి పదుల సంఖ్యలో ఇసుక ట్రాక్టర్లు దూసుకు వస్తున్నాయి. రోడ్లమీద పాదాచారులు వాహనదారులు ఈ ఇసుక ట్రాక్టర్ల వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇంత జరుగుతున్నా ఏ ఒక్క అధికారికి కూడా ఈ అక్రమ ఇసుక రవాణా కనిపించడం లేదా అని ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. ఇప్పటికైనా అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట ఇస్తారా లేక అక్రమ ఇసుక రవాణా చేసే వారికి అధికారులు సహకరిస్తారా అన్నది ఆసక్తిగా ఎదురు చూస్తున్న ప్రజలు.

# రష్యా చమురు కొనండి.. భారత్‌కు అమెరికా అనుమతి

మేకార్తి దినపత్రిక, మార్చి 07 ప్రతినిధి



రష్యా నుంచి చమురు కొనుగోలు చేసేందుకు భారత్‌కు అమెరికా అనుమతినివ్వడంపై దేశంలో ప్రతిపక్షాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేస్తున్నాయి. అమెరికా బ్లాక్‌మెయిల్ ఇంకా ఎంతకాలం కొనసాగుతుందని, ఇది అత్యంత సిగ్గుచేటు అని విరుచుకుపడ్డాయి. భారత సార్వభౌమత్వం, వ్యూహాత్మక స్వయంప్రతిపత్తి తీవ్ర ముప్పును ఎదుర్కొంటున్నాయని ఆందోళన వ్యక్తంచేశాయి. ఎప్‌స్టీన్ ఫైల్స్, అదానీ కేసు కారణంగా అమెరికాకు మోదీ లొంగిపోయారని, బ్లాక్‌మెయిల్‌కు గురవుతున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. మోదీ ప్రభుత్వం వరుసగా 'దౌత్యపరమైన ఆధిపత్యాన్ని వదులుకుంటున్నది' అని వ్యాఖ్యానించారు.అమెరికా తన సామంత దేశాలకు ఆంక్షలు విధించుకోవాలి, భారత్‌కు కాదు. ప్రపంచంలో భారత్ కూడా బాధ్యతాయుతమైన, సమాన భాగస్వామి. కానీ వాణిజ్యం నుంచి చమురు వరకు, డాటా నుంచి మిత్ర దేశాలతో దీర్ఘకాలిక సంబంధాల వరకు అన్నింటినీ మోదీ అమెరికాకు అప్పగించేశారు' అని దుయ్యబట్టారు. తన గమ్యాన్ని తానే నిర్దేశించుకొనే గర్వించదగిన రికార్డు భారత్‌కు ఉండేదని, కానీ ఇప్పుడు అది మసకబారిందని విపక్ష నేతలు విమర్శించారు. జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీతోపాటు వాజ్‌పేయి సహా ఏ ప్రధానీ ఇలా విదేశీ ఒత్తిళ్లకు తలొగ్గలేదని గుర్తుచేశారు.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com